# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

epaper.hyderabadpulsenews.in



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాద్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020
- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 149 | పేజీలు : 08 | ఆదివారం | 07-06-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


## అన్నామలై కొత్త ఉద్యమం...

24 గంటల్లో 14 లక్షల మంది చేరిక!

- బీజేపీకి రాజీనామా చేసిన తమిళనాడు నేత అన్నామలై
- 'వియ్ ది లీడర్స్' పేరుతో కొత్త రాజకీయ ఉద్యమం ప్రారంభం
- ప్రారంభించిన 24 గంటల్లోనే 14 లక్షల మంది చేరిక
- ఆయనకు మద్దతుగా పలువురు నేతల రాజీనామా



2

## త్వరలో 5 వేల పోలీస్ ఉద్యోగాలు

- ఇప్పటికే ఏఈఈ, డీప్యూటీ ఈవో పోస్టులకు నోటిఫికేషన్లు
- తీరనున్న నిరుద్యోగుల కల
- ది హిందూ హడిల్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి



2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో శుభవార్త చెప్పారు. త్వరలోనే 5 వేల పోలీసు ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్ ఇవ్వబోతున్నామని సీఎం వెల్లడించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం నుంచి టీజీపీఎస్సీ నుంచి వరస నోటీఫికేషన్లు వెలువడుతునే ఉన్నాయి. ఆర్ అండ్ బీ శాఖలో 222 ఏఈఈ(సివిల్) పోస్టులకు , ఇదే శాఖలో 49 ఏఈఈ(ఎలక్ట్రికల్) పోస్టులకు నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలిలో 19 అసిస్టెంట్ ఎన్విరాన్ మెంట్ ఇంజీనీర్లు పోస్టులు భర్తీ చేసేందుకు కూడా నోటిఫికేషన్ ఇచ్చింది ప్రభుత్వం. వీటితో పాటు విద్యాశాఖలో కీలకం... క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేసే 24 డిప్యూటీ ఈవో పోస్టులకు శుక్రవారం టీజీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ వరస

## కోటిచెరువు భూమిని వెంటనే వెనక్కివ్వు

పవన్ కల్యాణ్‌పై కవిత ఫైర్

- కోటి చెరువు శిఖం భూమిని పవన్ కబ్జా చేశారన్న కవిత
- తెలంగాణ ప్రభుత్వానికి భూమిని అప్పగించాలని డిమాండ్
- తెలంగాణ కచ్చితంగా తమ జాగీరేనని వ్యాఖ్య




2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

తెలంగాణ రాజకీయాల్లో భూకబ్జాల వ్యవహారం ఇప్పుడు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వర్సెస్ కవితగా మారి సరికొత్త వివాదానికి తెరలేపింది. హైదరాబాద్‌లోని 'కోటిచెరువు' శిఖం భూమిని పవన్ కల్యాణ్ కబ్జా చేశారంటూ టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. జూబ్లీహిల్స్‌లోని పార్టీ ఆఫీస్‌లో జరిగిన ప్రెస్ మీట్‌లో ఆమె మాట్లాడుతూ.. పవన్ గనుక ఆ

## ఐదు జిల్లాలకు భారీ వర్ష సూచన

- రాష్ట్రంలోకి విస్తరిస్తున్న నైరుతి రుతుపవనాలు
- అన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు
- హైదరాబాద్‌లో తేలికపాటి నుంచి మోస్తరు జల్లుల అంచనా



2

## మలేషియా కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలి: శ్రీధర్ బాబు

2

## రేవంత్ రెడ్డి కుమ్మక్కయ్యారు



2

- ఏపీ సీఎం చంద్రబాబుతో రేవంత్ రెడ్డి కుమ్మక్కయ్యారు: హరీశ్ రావు
- సాగునీటి ప్రాజెక్టులపై తమను విమర్శించే హక్కు రేవంత్ కు లేదన్న హరీశ్
- కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరుకు చేసిందేమీ లేదని వ్యాఖ్య
- ఈ ఏడాది 75 శాతం కృష్ణా నీటిని ఏపీ వాడుకుందని ఆరోపణ

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

పాలమూరు ప్రాజెక్టు సందర్శనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విమర్శలకు బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు గట్టి కౌంటర్ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డివి "మతిలేని మాటలు" అంటూ ఆయన తీవ్రస్థాయిలో

## సొంత పార్టీ మంత్రులను కూడా వదల్లేదు

ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎంపీ చామల సంచలన వ్యాఖ్యలు

- ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ఎదుట వాంగ్మూలం ఇచ్చిన చామల
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో ఆగ్రహం
- ట్యాపింగ్ నిందితులకు కచ్చితంగా శిక్ష పడుతుందని జోస్యం

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

తెలంగాణను కుదిపేసిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. భువనగిరి కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నేడు సిట్ ఎదుట హాజరయ్యారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో మీడియా కమిటీ చైర్మన్‌గా ఉన్న



2

## సింగరేణిలో భారీ కుంభకోణం..

రూ.1,600 కోట్ల బొగ్గు మాయంపై న్యాయ విచారణకు కేటీఆర్ డిమాండ్

- సుమారు 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైనట్లు కేటీఆర్ ఆరోపణ
- సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణకు డిమాండ్
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి లేఖ రాసి విచారణ కోరిన కేటీఆర్



2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లో సుమారు రూ. 1,600 కోట్ల విలువైన 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ. రామారావు (కేటీఆర్)

## ఏపీఎస్ ఆర్టీసీ బస్సులో మంటలు...

కిటికీల నుంచి దూకేసిన ప్రయాణికులు

- ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడి వద్ద తృటిలో తప్పిన భారీ ప్రమాదం
- జగ్గయ్యపేట నుంచి విజయవాడ వెళుతున్న బస్సులో మంటలు
- వెంటనే రోడ్డు పక్కన బస్సును ఆపేది అందరూ దిగిపోవాలంటూ కేకలు వేసిన డ్రైవర్
- ప్రయాణికులందరూ కిటికీల నుంచి క్షణాల్లో దిగిపోయిన వైనం




2

హైదరాబాద్ పల్స్,ఎన్టీఆర్

ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడి వద్ద ఒక భారీ బస్సు ప్రమాదం తృటిలో తప్పింది. జగ్గయ్యపేట నుంచి విజయవాడ వైపు వెళుతున్న ఏపీఎస్ఆర్టీసీ బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో

## ఇదిగో వచ్చేశాం

బొద్దింకలు రోడ్డెక్కలేవన్నారు: జంతర్ మంతర్‌లో అభిజిత్ దీక్ష



2

- ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ తొలి నిరసన
- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్
- నీట్ పేపర్ లీక్, సీబీఎస్ఈ ఫలితాల అవకతవకలపై ఆందోళన

హైదరాబాద్ పల్స్,ఢిల్లీ

దేశవ్యాప్త విద్యా వ్యవస్థలో నెలకొన్న సమస్యలపై యువత గళమెత్తింది. సోషల్ మీడియా వేదికగా సంచలనం సృష్టించిన 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) శనివారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తొలిసారిగా ప్రత్యక్ష నిరసన కార్యక్రమం చేపట్టింది. "బొద్దింకలు రోడ్డెక్కలేవన్న వారికి సమాధానంగానే మేము ఇక్కడికి వచ్చాం" అని సీజేపీ వ్యవస్థాపకుడు

## అసలు నువ్వెవరు?

ప్రకాశ్ రాజ్‌పై జనసేన నేత తీవ్ర ఆగ్రహం



2

- షూటింగ్‌లకు ప్రకాశ్ రాజ్ ఎప్పుడైనా సమయానికి వచ్చారా అని నిలదీత
- దేశానికి, తెలంగాణకు ఆయన చేసిన సేవ ఏంటని ఎద్దేవా
- గద్దర్ విషయంలో పవన్ కల్యాణ్‌ను విమర్శించే హక్కు లేదని వ్యాఖ్య

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

నటుడు ప్రకాశ్ రాజ్‌పై తెలంగాణ జనసేన నాయకుడు సాగర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జనసేన పార్టీ, ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ గురించి

## చర్యలు తప్పవు



2

### మంత్రి సీతక్క వార్నింగ్

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, సర్ అధికారులతో మంత్రి సీతక్క శనివారం సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. మహిళా భవనాల నిర్మాణ పురోగతిని రోజూ పరిశీలిస్తామని తెలిపారు. మహిళా సమాఖ్య భవనాల నిర్మాణాలు వేగవంతం చేయాలని సూచించారు. 8 వేల గ్రామాల్లో మహిళా భవనాల నిర్మాణంపై

# అన్నామలై కొత్త ఉద్యమం...

మొదటి పేజీ రువాయి

తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడు, మాజీ ఐపీఎస్ అధికారి కె. అన్నామలై బీజేపీకి రాజీనామా చేసి సంచలనం సృష్టించారు. జూన్ 5న పార్టీ ఆయన రాజీనామాకు ఆమోదం తెలిపిందే. వెంటనే ఆయన 'వియ్ ది లీడర్స్' పేరుతో నూతన రాజకీయ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. ఈ ఉద్యమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. ప్రారంభించిన కేవలం 24 గంటల వ్యవధిలోనే సుమారు 14 లక్షల మంది ఈ ఉద్యమంలో భాగస్వామ్యం కావడం గమనార్హం.గత కొంతకాలంగా పార్టీ రాష్ట్ర వ్యూహాల విషయంలో అధిష్ఠానంతో విభేదిస్తున్న అన్నామలై, చివరకు పార్టీని వీడాలని నిర్ణయించుకున్నారు. తన రాజీనామా లేఖను బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌కు పంపగా, ఆయన దానిని నిన్న ఆమోదించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పట్ల తనకు అమితమైన గౌరవం ఉందని, అయితే పార్టీని మరింత ఇబ్బంది పెట్టడం ఇష్టం లేకనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అన్నామలై తన లేఖలో పేర్కొన్నారు. 'సింగం'గా గుర్తింపు పొందిన ఆయన, 2020లో సివిల్ సర్వీసెస్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరారు. రాజకీయల్లోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే, 37 ఏళ్ల వయసులో రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి రికార్డు సృష్టించారు.'వియ్ ది లీడర్స్' ఉద్యమం ద్వారా తమిళనాడులో వారసత్వ, వ్యక్తిపూజ రాజకీయాలకు స్వస్తి పలికి, సమర్థవంతమైన ప్రత్యామ్నాయాన్ని తీసుకురావడమే తన లక్ష్యమని అన్నామలై ప్రకటించారు. విద్య, ఆరోగ్యం, యువతకు నాయకత్వ అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై ప్రధానంగా దృష్టి సారిస్తామని తెలిపారు. దివంగత రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం ఆశయాల స్ఫూర్తితో ఈ ఉద్యమాన్ని నిర్మిస్తామని వెల్లడించారు. అన్నామలైకి మద్దతుగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కరు నాగరాజన్‌తో సహా పలువురు కీలక నేతలు కూడా బీజేపీని వీడారు. ఈ నూతన ఉద్యమం రానున్న లోక్‌సభ ఎన్నికల నాటికి పూర్తిస్థాయి రాజకీయ పార్టీగా ఆవిర్భవించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# రేవంత్ రెడ్డి కుమ్మక్కయ్యారు

మొదటి పేజీ రువాయి

దుయ్యబట్టారు.నేడు ఓ న్యూస్ ఛానల్‌తో మాట్లాడిన హరీశ్ రావు...బీఆర్ఎస్ చేపట్టబోయే పాదయాత్ర భయంతోనే సీఎం రేవంత్ రెడ్డికి నిద్ర కరువైందని, సాగునీటి ప్రాజెక్టులపై తమను విమర్శించే నైతిక హక్కు ఆయనకు లేదని స్పష్టం చేశారు. "అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరుకు చేసిందేమీ లేదు. సీఎం రేవంత్ రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబుతో కుమ్మక్కై తెలంగాణకు తీవ్ర ద్రోహం చేస్తున్నారు. అందుకే ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ 75 శాతం కృష్ణా నీటిని వాడుకుంటే, తెలంగాణ కేవలం 25 శాతానికే పరిమితమైంది" అని హరీశ్ రావు ఆరోపించారు.ఈ వైఫల్యానికి గానూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో పాలమూరు పరిధిలో 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించామని గుర్తుచేశారు. పాలమూరు రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా మోసం చేసిందని, రాబోయే రోజుల్లో కొడంగల్‌లో రేవంత్ రెడ్డిని మళ్లీ ఓడించి, పాలమూరు గడ్డపై గులాబీ జెండా ఎగరేస్తామని హరీశ్ రావు ధీమా వ్యక్తం చేశారు.

# ఏపీఎస్ ఆర్టీసీ బస్సులో మంటలు...

మొదటి పేజీ రువాయి

ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అయితే డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో ఒక పెద్ద ప్రాణనష్టం తప్పి, అందరూ సురక్షితంగా బయటపడ్డారు.బస్సు గొల్లపూడి ప్రాంతానికి చేరుకోగానే, ఇంజన్ నుంచి ఒక్కసారిగా మంటలు, దట్టమైన పొగలు రావడాన్ని డ్రైవర్ గమనించాడు. వెంటనే అలర్ట్ అయిన ఆయన బస్సును రోడ్డు పక్కన ఆపి ప్రయాణికులను కిందకు దిగిపోవాల్సిందిగా గట్టిగా కేకలు వేశాడు. బస్సు తలుపు వైపు మంటలు వ్యాపించే ప్రమాదం ఉండటంతో... తీవ్ర ఆందోళనలో ఉన్న ప్రయాణికులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా బస్సు కిటికీల గుండా బయటకు దూకేశారు. ఒకరికొకరు సాయం చేసుకుంటూ అందరూ క్షణాల వ్యవధిలో బస్సు నుంచి సురక్షితంగా బయటపడ్డారు.సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ ఇంజన్లు ఘటనా స్థలానికి చేరుకుని బస్సులో చెలరేగిన మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చాయి. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో అటు అధికారులు, ఇటు ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.ఈ ప్రమాద ఘటనపై ఆర్టీసీ, పోలీస్ అధికారులు స్పందిస్తూ... కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. బస్సులో మంటలు చెలరేగడానికి గల కచ్చితమైన కారణాలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నామని, ఏదైనా మెకానికల్ ఫెయిల్యూర్ లేదా షార్ట్ సర్క్యూట్ లాంటి సాంకేతిక సమస్యల వల్ల ఈ ప్రమాదం జరిగిందా అనే కోణంలో వాహనాన్ని పరిశీలిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

# చర్యలు తప్పవు

మొదటి పేజీ రువాయి

ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆదేశించారు.ఇవి మహిళల ఆత్మగౌరవ భవనాలని మంత్రి సీతక్క అభివర్ణించారు. ఈ నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. ఎంపీడీవోలు ఈ పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. నాణ్యత, పురోగతిపై ఇంజినీరింగ్ అధికారులు నిరంతర పర్యవేక్షించాలని దిశానిర్దేశం చేశారు. ఉపాధి హామీ పనుల అమలుపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. గ్రామీణాభివృద్ధి పనుల్లో లక్ష్యాల సాధించాలని అధికారులకు.. మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు

# సింగరేణిలో భారీ కుంభకోణం..

మొదటి పేజీ రువాయి

సంచలన ఆరోపణలు చేశారు. ఈ భారీ కుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి కేటీఆర్ ఒక లేఖ రాశారు.సింగరేణిలోని పలు స్టాక్‌యార్డులలో బొగ్గు నిల్వల నిర్వహణలో తీవ్ర అవకతవకలు జరిగాయని కేటీఆర్ తన లేఖలో పేర్కొన్నారు. రికార్డుల ప్రకారం బొగ్గుపై సెస్, ఆదాయపు పన్ను చెల్లించినప్పటికీ, క్షేత్రస్థాయి తనిఖీల్లో నిల్వల మధ్య భారీ వ్యత్యాసం కనిపించిందని వివరించారు. ఈ వ్యవహారం వెనుక బొగ్గును అక్రమంగా తరలించి బహిరంగ మార్కెట్‌లో విక్రయించిన భారీ కుట్ర దాగి ఉందని ఆయన ఆరోపించారు.ఈ కుంభకోణం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ హస్తం ఉందని, లేదా బాధ్యులను కాపాడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కేటీఆర్ విమర్శించారు. ఈ విషయంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి, కేంద్రంలోని బీజేపీ మంత్రులకు మధ్య లోపాయికారీ సంబంధాలు ఉన్నాయేమోనని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. అందుకే కేంద్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ స్కామ్‌ను బయటపెట్టకుండా ఉండేందుకే తమ పార్టీ నేతలను అరెస్టు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

# సొంత పార్టీ మంత్రులను కూడా వదల్లేదు

మొదటి పేజీ రువాయి

ఆయన ఫోన్... జులై 30 నుంచి ఎన్నికలు ముగిసే వరకు అక్రమంగా ట్యాప్ అయినట్లు సిట్ అధికారులు గుర్తించి, బాధితుడిగా ఆయన స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు.విచారణ అనంతరం చామల మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎన్నికల వ్యూహాలు పసిగట్టేందుకు, కాంగ్రెస్ ముఖ్య నేతల సంభాషణలు వినేందుకు ఈ ట్యాపింగ్ కుట్రకు పాల్పడ్డారని ఆరోపించారు.అంతేకాకుండా, కేసీఆర్ కేవలం ప్రతిపక్షాలనే కాక.. అధికారం కోసం సొంత పార్టీ మంత్రులు, నేతల ఫోన్లను కూడా ట్యాప్ చేయించారని, అందులో మాజీ మంత్రి హరీశ్ రావు ఫోన్ కూడా ఉందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నుంచి వేరే పార్టీకి వెళ్లేవారిని ముందుగానే గుర్తించి బెదిరించారని దుయ్యబట్టారు. ఈ అక్రమ ట్యాపింగ్ నిందితులకు కచ్చితంగా కఠిన శిక్ష పడుతుందని జోస్యం చెప్పారు.

# ఇదిగో వచ్చేశాం

మొదటి పేజీ రువాయి

అభిజీత్ దీప్కే ఈ నిరసనను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.నీట్-యూజీ పేపర్ లీక్, సీబీఎస్ఈ 12వ తరగతి ఫలితాల్లో దొర్లిన అవకతవకల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈ ఆందోళన నిర్వహించారు. ఈ నిరసనలో విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థులు, వారి తల్లిదండ్రులతో పాటు ప్రముఖ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ కూడా పాల్గొన్నారు.కొద్దిరోజుల క్రితం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ యువతలో కొందరిని ఉద్దేశించి 'బొద్దింకలు', 'పరాన్నజీవులు' అని చేసిన వ్యాఖ్యలకు వ్యంగ్య స్పందనగా ఈ పార్టీ ఆవిర్భవించింది. బోస్టన్ యూనివర్సిటీలో విద్యనభ్యసించిన అభిజిత్ దీప్కే, ఈ అవమానాన్ని యువత నిరాశకు, నిరుద్యోగానికి ప్రతీకగా మార్చి ఆన్‌లైన్‌లో ఉద్యమాన్ని ప్రారంభించారు. అనతికాలంలోనే లక్షలాది మంది మద్దతుదారులను సంపాదించుకున్న ఈ ఉద్యమం, ఇప్పుడు క్షేత్రస్థాయి పోరాటంగా రూపాంతరం చెందింది.పరీక్షల నిర్వహణలో పారదర్శకత, విద్యారంగ డిజిటలైజేషన్ లోపాలను సరిదిద్దడం, విద్యార్థులపై మానసిక ఒత్తిడిని తగ్గించే చర్యలు చేపట్టడం వంటివి తమ ప్రధాన డిమాండ్లని నిరసనకారులు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఢిల్లీ పోలీసులు వెయ్యి మందికి పైగా సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ముందుజాగ్రత్త చర్యగా ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు.



# అసలు నువ్వెవరు?

మొదటి పేజీ రువాయి

మాట్లాడే హక్కు ప్రకాశ్ రాజ్‌కు ఎక్కడిదని ఆయన ప్రశ్నించారు. ప్రకాశ్ రాజ్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా సాగర్ ఘాటైన విమర్శలు చేశారు."జనసేన ఒంటరిగా పోటీ చేస్తుందో, పొత్తుతో వస్తుందో ఆయనకెందుకు? అసలు ప్రకాశ్ రాజ్ ఎవరు? మేమెందుకు ఆయనకు సమాధానం చెప్పాలి?" అని సాగర్ సూటిగా నిలదీశారు. ప్రశాంతంగా ఉన్నవారిని కెలకడం ప్రకాశ్ రాజ్‌కు అలవాటని ఆరోపించారు.గద్దర్ అంశంపై మాట్లాడుతూ, "గద్దర్‌ను ఎవరు ఉపయోగించుకున్నారు? పవన్ కల్యాణ్ జేబు నుంచి నేరుగా డబ్బులు తీసుకునేంత చనువు తనకు ఉందని స్వయంగా గద్దరే చెప్పారు" అని ఆయన గుర్తుచేశారు. ప్రకాశ్ రాజ్ వృత్తిపరమైన ప్రవర్తనను కూడా సాగర్ ప్రశ్నించారు. "అసలు ఆయన ఎప్పుడైనా షూటింగ్‌కు సమయానికి వచ్చారా? మీరు ఎంత సహృదయులో మీ చిత్ర పరిశ్రమ వారిని అడిగితే తెలుస్తుంది" అంటూ ఎద్దేవా చేశారు.ఈ దేశానికి, ప్రత్యేకించి తెలంగాణకు ప్రకాశ్ రాజ్ చేసిన తోడ్పాటు ఏమిటని సాగర్ ప్రశ్నించారు. "తెలంగాణ సాయుధ పోరాటం, రజాకార్ ఉద్యమంలో పాల్గొని కుటుంబాలను పోగొట్టుకుంది ప్రకాశ్ రాజా?" అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "అసలు నువ్వెవరు ప్రకాశ్ రాజ్?" అని సూటిగా ప్రశ్నించిన ఆయన, తెలంగాణకు ప్రకాశ్ రాజ్ చేసిన సేవ ఏంటని నిలదీశారు. దేశంలోని అన్ని రాష్ట్రాల రాజకీయ వ్యవహారాల్లో తలదూర్చడం ఆయనకు అలవాటుగా మారిందని విమర్శించారు.

# కోటిచెరువు భూమిని వెంటనే వెనక్కివ్వు

మొదటి పేజీ రువాయి

భూమిని ఆక్రమించలేదని చెబితే, వెంటనే ఆ స్థలాన్ని తెలంగాణ ప్రభుత్వానికి అప్పగించి, అక్కడి నిర్మాణాలను, మట్టిని తొలగించాలని డిమాండ్ చేశారు.నీటిపారుదల శాఖ రికార్డుల ప్రకారం ఆ 10 ఎకరాల భూమి పూర్తిగా 'శిఖం' (ప్రభుత్వ) భూమి అని కవిత స్పష్టం చేశారు. కానీ రిజిస్ట్రేషన్ సమయంలో కేవలం 3 ఎకరాలను మాత్రమే శిఖం భూమిగా చూపి, మిగిలిన 7 ఎకరాలను 'మాగాణి' (ప్రైవేట్) భూమిగా మార్చేశారని.. ఇది స్పష్టమైన నిబంధనల ఉల్లంఘనే అని ఆమె ఎండగట్టారు.ఇటీవల పవన్ చేసిన "తెలంగాణ మీ అబ్బ సొత్తా.. మీ జాగీరా?" అనే వ్యాఖ్యలపై కవిత అత్యంత ఘాటుగా స్పందించారు. "అవును, ఇది కచ్చితంగా మా జాగీరే! 1,200 మంది అమరవీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ ఇది. ఇది తెలంగాణ ప్రజల సొత్తు, ఎవరి ముత్తాతలదో కాదు" అని కవిత ప్రతిస్పందించారు.ఆంధ్రప్రదేశ్‌లో రాజధానిని కూడా నిర్మించలేకపోయిన పవన్.. ఇప్పుడు తెలంగాణలో కేవలం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో బీజేపీకి సరైన స్థానిక నాయకులు లేకపోవడం వల్లే పవన్‌ను వాడుకుంటున్నారని విమర్శించారు.ప్రజా గాయకుడు గద్దర్‌కు తాను కారు కొనిచ్చి సాయం చేశానన్న పవన్ వ్యాఖ్యలను కూడా కవిత తప్పుబట్టారు. నైజాం ఏరియా నుంచి తన సినిమాల ద్వారా కోట్లాది రూపాయల రెవెన్యూ సంపాదిస్తున్న పవన్.. ఇక్కడి జానపద కళాకారులను గానీ, చిన్న నిర్మాణాత్మక శక్తులను గానీ ఎప్పుడైనా ఆదుకున్నారా? అని ప్రశ్నించారు. పైగా జానపద కళాకారుల ట్యూన్లను వాడుకుంటూ వారికి కనీస గుర్తింపు ఇవ్వడం లేదని ఆరోపించారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా కవిత తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా ఆమె ఒక ఆసక్తికరమైన పోలికను తెరపైకి తెచ్చారు. "అప్పట్లో కేటీఆర్(కేసీఆర్, టి. హరీశ్ రావు, రామారావు (కల్వకుంట్ల తారకరామారావు) పాలన అనుకుంటే.. ఇప్పుడు కూడా నడుస్తోంది కేటీఆర్ (కొండారెడ్డి, తిరుపతి రెడ్డి, రేవంత్ రెడ్డి) పాలనే" అంటూ వ్యగ్యంగా కామెంట్ చేశారు. గతంలో దోపిడీకి కిటికీలు తెరిస్తే... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా తలుపులే బార్లా తెరిచిందని ఆరోపించారు. ప్రభుత్వ భూములను ఇలాగే అమ్మేసుకుంటూ పోతే రాబోయే తరాలకు ఏమీ మిగలదని, ఈ ల్యాండ్ స్కామ్‌లన్నింటినీ తాము త్వరలోనే బయటపెడతామని కవిత హెచ్చరించారు.

# త్వరలో 5వేల పోలీసు ఉద్యోగాలు

మొదటి పేజీ రువాయి

నోటిఫికేషన్లతో రాష్ట్ర నిరుద్యోగ యువత ఎలాగైనా ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో పుస్తకాలతో కుస్తీ పట్టేందుకు సిద్ధమవుతున్నారు.

'ది హిందూ హడిల్ ' పేరిట బెంగుళూరులో ద హిందూ గ్రూప్ డైరెక్టర్ ఎన్.రామ్ తో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో రాష్ట్రాన్ని పాలించే అవకాశం వచ్చిన వారు పాలకులుగా భావించారని, తాను మాత్రం ప్రజలకు సేవ చేయడానికి వచ్చిన ప్రజాప్రతినిధిగా బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ యువత, రైతులు, కూలీలు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను దగ్గరగా తెలుసుకున్నానని చెప్పారు. ముఖ్యంగా నిరుద్యోగ యువత ఆవేదనను అర్థం చేసుకున్నానని పేర్కొన్నారు. 1969 తొలి దశ తెలంగాణ ఉద్యమం, 2009 తెలంగాణ ఉద్యమం రెండూ ఉద్యోగాల అంశం చుట్టూనే సాగాయని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో సుమారు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ, గత ప్రభుత్వం ఆ సమస్యను పరిష్కరించలేదని విమర్శించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు యూపీఎస్సీ ఛైర్మన్, సభ్యులతో చర్చించి వారి విధానాలను అధ్యయనం చేసినట్లు తెలిపారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా నియామక ప్రక్రియ నిర్వహించే విధానాలను టీజీపీఎస్సీలో అమలు చేశామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే 67,760 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని, ఇది దేశంలోనే అత్యధిక సంఖ్య అని రేవంత్ రెడ్డి తెలిపారు. ఇటీవలే కొత్త నోటిఫికేషన్లు విడుదల చేశామని, యువత ఉద్యోగాల కోసం సిద్ధమవుతోందని చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

# ఐదు జిల్లాలకు భారీ వర్ష సూచన

మొదటి పేజీ రువాయి

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు విస్తరించేందుకు వాతావరణం అనుకూలిస్తోంది. ఈ క్రమంలో జూన్ 7 (ఆదివారం)రాష్ట్రంలోని ఐదు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరిక జారీ చేసింది. వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.ఐఎండీ వెల్లడించిన తాజా బులెటిన్ ప్రకారం, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. అలాగే, రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాల్లోనూ పలుచోట్ల ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.హైదరాబాద్ సహా పరిసర ప్రాంతాల్లో రానున్న 24 గంటల పాటు ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. సాయంత్రం లేదా రాత్రి సమయాల్లో నగరంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని చోట్ల ఈదురు గాలులతో కూడిన భారీ వర్షపు జల్లులు పడే వీలుందని అంచనా వేశారు. నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రత 38 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 27 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. రాబోయే రెండు, మూడు రోజుల్లో రుతుపవనాలు రాష్ట్రంలోని మరిన్ని ప్రాంతాలకు విస్తరించనున్నట్లు వాతావరణ కేంద్రం వివరించింది.

# మలేషియా కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలి: శ్రీధర్ బాబు

మొదటి పేజీ రువాయి

తెలంగాణలో సెమీ కండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు పూర్తి అనుకూల పరిస్థితులు ఉన్నాయని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. మలేషియా కంపెనీలు తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టేలా ముందుకు రావాలని సూచించారు. ప్రపంచ స్థాయి 'సెమీ కండక్టర్ ఎకోసిస్టం' అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పని చేస్తోందని వెల్లడించారు. హైదరాబాద్‌ను చిప్ డిజైన్, ఎలక్ట్రానిక్స్, అధునాతన సాంకేతిక రంగాల్లో అంతర్జాతీయ కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.సెమీ కండక్టర్, ఏఐ, ఇన్నోవేషన్, లైఫ్ సైన్సెస్, బయోటెక్నాలజీ, ఏరోస్పేస్ వంటి రంగాల్లో అపార అవకాశాలు ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. తెలంగాణను 'గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ డెస్టినేషన్'గా మార్చేందుకు అంతర్జాతీయ భాగస్వామ్యాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. పెనాంగ్‌కు ఉన్న సెమీ కండక్టర్ అసెంబ్లీ, టెస్టింగ్, ప్యాకేజింగ్ అనుభవం తెలంగాణకు ఉపయోగపడుతుందని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ – మలేషియా మధ్య సాంకేతిక, పెట్టుబడి సహకారాన్ని బలోపేతం చేయాలని ఇరుపక్షాలు అంగీకరించాయి. మలేషియా ప్రతినిధి వైబీ జగదీప్ సింగ్ దియో తెలంగాణతో కలిసి పనిచేయడానికి ఆసక్తి వ్యక్తం చేశారు.

# బీరంగూడ డివిజన్లో ఎమ్మెల్యే జిఎంఆర్ సుడిగాలి పర్యటన

**అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి కాలనీలలో క్షేత్రస్థాయి పర్యటన**

**ప్రజల సమస్యలు తెలుసుకుంటూ.. పరిష్కారానికి చర్యలు.**

**బీరంగూడ అయ్యప్ప దేవాలయం నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ**

**పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**



**అమీన్పూర్, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 06:** బీరంగూడ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ.. నేరుగా ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.శనివారం ఉదయం బీరంగూడ డివిజన్ పరిధిలోని గ్రీన్ మెడోస్ కాలనీ, వందనపురి కాలనీ, జయలక్ష్మి నగర్, రాఘవేంద్ర కాలనీ, మారుతీ నగర్ కాలనీ, సృజన లక్ష్మీ నగర్ కాలనీలలో బల్దియా అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ప్రతి కాలనీలో ప్రధానంగా మౌలిక వసతులపై ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. ఇటీవల అమీన్పూర్ మున్సిపాలిటీ.. సైబరాబాద్ కార్పొరేషన్ లో వెళ్లినం కావడం మూలంగా నిధుల సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. ఇదే అంశంపై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన ను కలిసి మున్సిపాలిటీకి చెందిన మిగులు నిధులను వెంటనే మంజూరు చేయాలని సైతం విన్నవించడం జరిగిందని తెలిపారు.నూతన అభివృద్ధి పనుల కోసం వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు.గ్రీన్ మెడోస్ కాలనీలో ఓపెన్ జిమ్, నూతన డివైడర్, సెంట్రల్ లైటింగ్, సీసీ రోడ్డు పునరుద్ధరణ పనులకు అధికారులు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.రాఘవేంద్ర కాలనీలో గల పోచమ్మ కుంట అభివృద్ధి కోసం అతి త్వరలో నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులతో సంయుక్త సమావేశం ఏర్పాటు చేసి చెరువు హద్దు బందులు నిర్ణయించడంతోపాటు.. అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని తెలిపారు. జయలక్ష్మి నగర్ కాలనీ ఫేజ్ ×× కాలనీలో సొసైటీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు.

**అయ్యప్ప దేవాలయం అభివృద్ధికి సొంత నిధులు..**

బీరంగూడ గుట్ట పైన నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణానికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. శనివారం ఉదయంఅ ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి దేవాలయ నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించారు. దేవాలయ నిర్మాణం పూర్తి చేసేందుకు అతి త్వరలో సొంత నిధులు అందించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులకు తెలిపారు. ప్రతి ఒక్కరిలో భక్తి భావం పెంపొందించడంలో భాగంగా నియోజకవర్గం వ్యాప్తంగా సొంత నిధులతో 200 లకు పైగా దేవాలయాలు నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు.

**ఇసుక బావి సిసి రోడ్డు పనుల పరిశీలన..**



బీరంగూడ డివిజన్ పరిధిలోని ఇసుక బావి బ్రిడ్జి నుండి బిహెచ్ఎల్ బస్ డిపో వరకు నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ అంశంలో ఎలాంటి అవంతరాలు ఎదురైన పూర్తి చేస్తామని ఎమ్మెల్యే జిఎంఆర్ కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. సీసీ రోడ్డు నిర్మాణ అంశంలో బిహెచ్ఇఎల్ అధికారులు అభ్యంతరం చెప్పడంతో పనులు నిలిచిపోయాయని ఆయా కాలనీల వాసులు ఇటీవల ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం రోడ్డు పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. వందలాది కాలనీల ప్రజల సౌకర్యార్థం నిర్మిస్తున్న సిసి రోడ్డు అంశంలో బిహెచ్ఇఎల్ అధికారులు అభ్యంతరం తెలపడం శోచనీయమని అన్నారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులను వారం రోజుల్లో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశించారు. ప్రజల కోసం ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, డిఈ వెంకటరమణ, విద్యుత్ శాఖ ఏడి సంజయ్, జలమండలి డిజిఎం శివ,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆయా కాలనీల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# ధర్మ రక్షణ కోసమే రథయాత్ర..!

**- అవధూత గిరి మహారాజ్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 06, జహీరాబాద్ :** సనాతన ధర్మ రక్షణ, దేవాలయాల పరిరక్షణ కోసం తెలుగు రాష్ట్రాల్లో "ఆదిశంకరాచార్య వైభవం" పేరుతో రథయాత్ర నిర్వహిస్తున్నట్లు బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్ పేర్కొన్నారు. శనివారం ఆశ్రమ ఆవరణంలో రథయాత్రకు సంబంధించిన బుక్లెట్ను విడుదల చేశారు. గత ఏప్రిల్ 21న హైదరాబాద్లోని తాడ్బండ్ హనుమాన్ దేవాలయంలో మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఈ యాత్ర ప్రారంభమైందని,త్వరలోనే ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రవేశించనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో ధర్మం, దేవాలయాలు, భారతీయ సంస్కృతి - సంప్రదాయాల పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించడమే రథయాత్ర ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే, ఆదిశంకరాచార్యుల విగ్రహాల ఏర్పాటుకు సంబంధించిన కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. హిందూ ధర్మం సత్యం, అహింస, దయ, సేవ, పరస్పర గౌరవం వంటి విలువలను బోధిస్తుందని, సమాజంలో నైతిక విలువలు పెంపొందించడంలో ధర్మం కీలక పాత్ర పోషిస్తుందని అవధూత గిరి మహారాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ వేదభారతి వ్యవస్థాపకులు డాక్టర్ రేమెళ్ల అవధానులు, ఆధ్యాత్మికవేత్త



ప్రసాద్, ఆనందగిరి మాత, నందినిగిరి మాత, వైదిక పాఠశాల విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమం కోసం కలంతో పోరాడిన యోధుడు....

**దశాబ్ద కాలం ఉద్యమంలో పాల్గొన్న హిమ్మత్ సింగ్**

**జర్నలిస్టు ఠాకూర్ హిమ్మత్ సింగ్కు సత్కారం**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర సాధకుడు కెసిఆర్ ఇచ్చిన పిలుపును అందుకుని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దశాబ్దకాలం పాటు ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న సీనియర్ ఉద్యమ నాయకుడు, జర్నలిస్టు ఠాకూర్ హిమ్మత్ సింగ్కు శనివారం ఘన సత్కారం లభించింది. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టిన నమస్తే తెలంగాణ పత్రికలో 15 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాజపేట మండల సీనియర్ జర్నలిస్టుగా ఆయన అందించిన సేవలను గుర్తిస్తూ సత్కారం చేసినట్లు చెప్పారు. తెలంగాణ ఉద్యమ కాలంలో ప్రజల గొంతుకగా, ఉద్యమ భావజాలాన్ని గ్రామ గ్రామానికీ చేరవేస్తూ, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో ఠాకూర్ హిమ్మత్ సింగ్ విశేష కృషి, ఉద్యమ స్ఫూర్తిని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని అక్షర రూపంలో ప్రజలకు చేరవేసిన జర్నలిస్టుగా ఆయన సేవలు చిరస్మరణీయం అని అన్నారు.

పత్రికా రంగంలో నిబద్ధత, నిజాయితీ, ప్రజా సమస్యల పట్ల అంకితభావంతో 15 సంవత్సరాలుగా నిరంతర సేవలందిస్తున్న ఆయనకు సత్కారం బాధ్యత అన్నారు."తెలంగాణ ఉద్యమం కోసం కలంతో పోరాడిన యోధుడు... ప్రజా సమస్యలకు అక్షర రూపం ఇచ్చిన జర్నలిస్టు, నమస్తే తెలంగాణతో 15 ఏళ్ల అనుబంధాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న ఠాకూర్ హిమ్మత్ సింగ్కు చిరు సత్కారం చేసినట్లు ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం



నరసింహులు, తెలంగాణ ఉద్యమ జేఏసీ మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, రాజు తదితరులు ఉన్నారు. అంతకుముందు ఉద్యమ జేఏసీ అధ్యక్షురాలిగా నియమితులైన ఎడ్ల బాలలక్ష్మిని, హిమ్మత్ సింగ్ శాలువాతో సత్కరించి అభినందించారు.

# చెత్తను నాలుగు వేర్వేరు డబ్బాల్లో సేకరించేలా చర్యలు....

**గ్రామాల్లో పరిశుభ్రతను కాపాడేందుకు అధికారుల చర్యలు....**

**గ్రామాల్లో ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించేల అధికారుల తీవ్ర కసరత్తు...**

**గ్రామాల్లో పరిశుభ్రతకు కొత్త విధానం అమలు.....**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు చెత్త నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు గ్రామపంచాయతీలు కొత్త విధానాన్ని అమలు చేస్తున్నాయి. ఇకపై ఇంటింటి నుంచి వచ్చే చెత్తను నాలుగు వేర్వేరు డబ్బాల్లో సేకరించేలా చర్యలు చేపడుతున్నారు. ఈ విధానం ద్వారా తడి, పొడి, ప్లాస్టిక్, ప్రమాదకర వ్యర్థాలను వేర్వేరుగా సేకరించి శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించనున్నారు. ప్రస్తుతం చాలా చోట్ల అన్ని రకాల వ్యర్థాలను ఒకే చోట వేయడం వల్ల చెత్త నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనివల్ల పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు రీసైక్లింగ్ ప్రక్రియ కూడా ప్రభావితమవుతోంది. ఈ సమస్యలకు పరిష్కారంగా నాలుగు డబ్బాల విధానాన్ని అమలు చేయాలని అధికారులు నిర్ణయించారు. కొత్త విధానం ప్రకారం ఆకుకూరల అవశేషాలు, ఆహార పదార్థాల మిగులు వంటి తడి చెత్తను ఒక డబ్బాలో, కాగితాలు, గుడ్డలు, ఇతర పొడి వ్యర్థాలను మరో డబ్బాలో వేయాలి. ప్లాస్టిక్ వస్తువులను ప్రత్యేక డబ్బాలో, బ్యాటరీలు, బల్బులు, ఇతర ప్రమాదకర వ్యర్థాలను మరో డబ్బాలో వేయాల్సి ఉంటుంది.ఈ విధానం అమలుతో చెత్తను సులభంగా వర్గీకరించి రీసైక్లింగ్కు పంపించవచ్చని అధికారులు చెబుతున్నారు. తడి చెత్తతో సేంద్రియ ఎరువుల తయారీకి అవకాశం ఉండగా, ప్లాస్టిక్ వ్యర్థాలను పునర్వినియోగానికి ఉపయోగించవచ్చు. దీంతో చెత్త పరిమాణం తగ్గి పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందనుంది. గ్రామాల్లో పరిశుభ్రతను కాపాడేందుకు ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించాలని అధికారులు




సూచిస్తున్నారు. ప్రతి ఇంటి వారు చెత్తను సరైన డబ్బాల్లో వేస్తే గ్రామాలు మరింత పరిశుభ్రంగా మారడంతో పాటు స్వచ్ఛ గ్రామాల లక్ష్యం సాకారం అవుతుందని పేర్కొంటున్నారు. నాలుగు డబ్బాల విధానం విజయవంతమైతే గ్రామీణ ప్రాంతాల్లో చెత్త నిర్వహణలో గణనీయమైన మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు.

# చిట్కుల్ గ్రామంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**మునిసిపల్ చైర్మన్ మోటే సుమలత ఆధ్వర్యంలో**



**పటాన్ చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 06 :** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99 రోజులు) కార్యక్రమం భాగంగా వార్డు సభ నిర్వహించారు. మునిసిపల్ చైర్మన్ మోటే సుమలత ఆధ్వర్యంలో జరిగిన సభలో గ్రామ సమస్యలు, ప్రభుత్వం ఇచ్చే ఇళ్ల స్థల పట్టా రెగ్యులేషన్, అర్హులకు ఇండిరమ్మ ఇళ్లు కట్టే చర్యలు ప్రధాన అంశాలుగా చర్చించబడ్డాయి. సభలో సానిటేషన్ సంబంధిత సమస్యలు --- మురుగునీరు నిల్వ, వీధి దీపాల ఏర్పాటు, అండర్గ్రౌండ్ డ్రెయినేజ్ అవసరం, తడిచి పొడి చెత్త వేరు చేయడంపై గ్రామస్తులకు అవగాహన ఏర్పాటుపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాం. రాగల వర్షాకాలంలో ఇంటల మధ్య నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, ఓటరు జాబితా మ్యాపింగ్, సవరణలు మరియు సెన్సస్ ప్రక్రియలపై భూభాగాధికారులతో గ్రామ ప్రజలకు పూర్తి సమాచారం ఇవ్వబడిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ వెంకట కిషన్, రెవెన్యూ మరియు వివిధ శాఖల అధికారులు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, గ్రామ ప్రజలు, యువత మరియు మహిళలు పాల్గొన్నారు.

# ఎడ్ల బాలలక్ష్మిని సత్కరించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్....



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేసిన ఉద్యమ నాయకురాలు ఎడ్ల బాలలక్ష్మి రాజాపేట మండల టీయూజేఏసీ (తెలంగాణ ఉద్యమ జేఏసీ) అధ్యక్షురాలిగా నియమితులైన సందర్భంగా శనివారం ఘనంగా సత్కరించారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని నేటికీ కొనసాగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎడ్ల బాలలక్ష్మికి ఈ బాధ్యతలు దక్కడం ఉద్యమకారులకు గర్వకారణమని, ఉద్యమ కాలంలో గ్రామ గ్రామాన తిరుగుతూ తెలంగాణ ఆవశ్యకతను ప్రజలకు వివరించడంలో ఆమె విశేష పాత్ర పోషించారని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. మహిళా నాయకత్వానికి ఆదర్శంగా నిలుస్తూ, ఉద్యమ భావజాలాన్ని ముందుకు తీసుకెళ్తున్న ఎడ్ల బాలలక్ష్మి టీయూజేఏసీ అధ్యక్షురాలిగా ఉద్యమ ఆశయాల సాధనకు మరింత కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆమెకు లభించిన ఈ పదవి ఉద్యమ సేవలకు గుర్తింపుగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జలసాధన సమితి కన్వీనర్ ఎస్సీ సెల్ నియోజకవర్గ నాయకులు ఎర్ర గోకుల జస్వంత్, మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య తదితరులున్నారు

# కవిత కుటుంబానికి పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన చింతిగారి కవిత కుటుంబానికి 2004-05 విద్యా సంవత్సరం బ్యాచ్ సభ్యులు అండగా నిలిచారు. కష్టకాలంలో ఉన్న ఆమెకు రూ.20,500 ఆర్థిక సహాయాన్ని శనివారం రోజు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ విరాళాల కార్యక్రమానికి సహకరించిన బ్యాచ్ సభ్యుల సేవాభావం ఎందరికో స్ఫూర్తిదాయకమని స్థానికులు కొనియాడారు. తమకు తోడుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కవిత కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# భారత్ లోకి పాకిస్థాన్ ఉత్పత్తులు..! రంగంలోకి దర్యాప్తు బృందాలు..




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 06, పూణె :**
భారత్ లోని జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ లోయలో గతేడాది ఏప్రిల్ 22 న ఉగ్రవాదులు జరిపిన మారణహోమంలో 26 మంది టూరిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ ఈ ఘటనకు కారణమని తెలిసిన నేపథ్యంలో పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ లోని 9 కీలక ఉగ్రవాద స్థావరాలపై భారత్ సైన్యం దాడులు చేసింది. ఈ మేరకు వాటిని పూర్తిగా ధ్వంసం చేసింది. అలాగే పాకిస్థాన్ ఉత్పత్తులపైనా నిషేధం విధించింది. ఇరు దేశాల మధ్య వాణిజ్యం, రాకపోకలు కూడా నిలిచిపోయాయి. ఇలాంటి కఠినమైన నిర్ణయాలను భారత్ తీసుకుంది.అయితే ఇటీవలి కాలంలో పాకిస్థాన్ ఉత్పత్తులు భారత్ లో ప్రత్యక్షం కావడం తీవ్ర కలకలం రేపుతోంది. ఇటీవల మేడ్ ఇన్ పాకిస్థాన్ ఫ్యాన్ వార్తను మరువక ముందే మహారాష్ట్రలోని పూణెలో మరో షాకింగ్ ఘటన తాజాగా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. పూణెలోని చించ్వాడా ప్రాంతంలోని మోర్యా గోసావి గణపతి ఆలయం వద్ద నిర్వహించిన జాతరలో ఓ మహిళ బెడ్ షీట్ ను కొనుగోలు చేసింది. ఆ బెడ్ షీట్ ను ఇంటికెళ్లి చూడగా దానిపై 'మేడ్ ఇన్ పాకిస్థాన్' అని స్టిక్కర్ ఉంది. ఈ మేరకు ఆ ఘటనను వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసింది.పాకిస్థాన్ ఉత్పత్తులపై ఆంక్షలు ఉన్నప్పటికీ ఇలాంటి వస్తువులు స్థానిక మార్కెట్ లోకి ఎలా వస్తున్నాయో అర్థం కావడం లేదని.. కొనుగోలు దారులు జాగ్రత్తగా ఉండాలని ఈ మేరకు ఆ మహిళ వీడియోలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఆమె పోస్టు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరల్ అవుతోంది. ఈ ఘటనపై స్థానిక పోలీసులు వెంటనే స్పందించారు. పోలీస్ అధికారి రంజిత్ జాదవ్ నేతృత్వంలో ఈ వ్యవహారంపై విచారణకు ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఆ బెడ్ షీట్ విక్రయించిన వ్యక్తిని గుర్తించేందుకు గాలింపు చర్యలను ముమ్మరం చేస్తున్నారు. ఇక ప్రస్తుతం ఈ కేసుపై దర్యాప్తు జరుగుతోంది. గతంలోనూ మేడ్ ఇన్ పాకిస్థాన్ అని ఉన్న ఫ్యాన్ కు సంబంధించిన పోస్టు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన సంగతి తెలిసిందే.

# ఐలయ్యకు శుభాకాంక్షలు తెలిపిన తంగాళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ దంపతులు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు, యాదాద్రి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బీర్ల ఐలయ్య జన్మదినం సందర్భంగా వారిని భువనగిరి పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, పీసీసీ డెలిగేట్ తంగళ్లపల్లి రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కూర శివకుమార్, హీరెకర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

# బిర్ల ఐలయ్యకు నోటు బుక్ లు అందజేసిన కాంగ్రెస్ నాయకులు



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బిర్ల ఐలయ్య పుట్టిన రోజు సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి బిర్ల ఐలయ్యకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసి నోటు బుక్ లు అందజేసిన రాజపేట మండలం దూది వెంకటాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఈ కార్యక్రమంలో దూది వెంకటాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్కిర్త కనకరాజు, బీసీ సెల్ గాదె సురేష్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గోడిషేల నాగేష్, సోషల్ మీడియా కన్వీనర్ బీమగని కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజపేటలో ఘనంగా బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకలు.....

## పత్యేక ఆకర్షణగా నిలిచిన జిల్లా కార్యదర్శి ఇంజ నరేష్.....




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. రాజపేట మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు బీర్ల ఫౌండేషన్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రాజపేట పట్టణ కేంద్రంలోని గాంధీ విగ్రహము వద్ద ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పిల్లలకు బహుమతులను నోటి పుస్తకాలను అందజేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఇంజ నరేష్



ప్రత్యేక ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి పండుగ వాతావరణంలో ఐలయ్య జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకల్లో ఇంజ నరేష్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం యాదగిరిగుట్టలోని బీర్ల ఐలయ్య నివాస గృహంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో తరలి వెళ్లి శాలువా నోటు పుస్తకాలు పుష్పగుచ్చాలతో బీర్ల ఐలయ్యకు సత్కారం చేసి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, చల్లూరు సర్పంచ్ బీమగాని రూప బాలనరసయ్య గౌడ్, ఉపసర్పంచి బొంత సుధాకర్, కాంగ్రెస్ నాయకులు దిడిగ రమేష్, నర్సాపురం గ్రామ సర్పంచి ఈ ఎమ్మ శిరీష నాగరాజు, పాము కుంట సర్పంచు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు రంగ నరేష్ గౌడ్, బసంతాపురం సర్పంచ్ మెండు రత్నమాల, మెండు భాస్కర్ రెడ్డి, మసిరెడ్డి సురేందర్ రెడ్డి తదితరులున్నారు.

# భారత్‌పై ఆంక్షలు విధించేవారే తీవ్ర పర్యవసానాలను అనుభవిస్తారు.. పుతిన్ స్ట్రాంగ్ వార్నింగ్..!



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 06 :**
రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారతదేశ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తికి, స్వతంత్ర విదేశాంగ విధానానికి గట్టి మద్దతు తెలిపారు. భారతదేశంపై ఆంక్షల ముప్పు తక్షణమే ఎదురుదెబ్బ తీస్తుందని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. వార్షిక సెయింట్ పీటర్స్‌బర్గ్ అంతర్జాతీయ ఆర్థిక ఫోరమ్ లో మాట్లాడుతూ.. భారతదేశం ఎల్లప్పుడూ సార్వభౌమ దేశంగా వ్యవహరిస్తుందని, ప్రధాని మోదీ నాయకత్వానికి ఆంక్షల రూపంలో ఎదురయ్యే ఎలాంటి ముప్పు అయినా తక్షణమే ఎదురుదెబ్బ అవుతుందని రష్యా అధ్యక్షుడు అన్నారు.మేము చాలా కాలంగా ప్రధానమంత్రి మోదీతో సన్నిహితంగా సంప్రదింపులు జరుపుతున్నాము. నాకు తెలిసినంతవరకు, అన్ని ఆంక్షలు ఎత్తివేయబడ్డాయి. అమెరికా, భారతదేశాల మధ్య సంబంధాలు విజయవంతంగా అభివృద్ధి చెందుతున్నాయి. తమకు అత్యంత ఆధునికమైనవిగా, అత్యంత అనువైనవిగా భావించే ఉత్పత్తులను ఎంచుకునే స్వేచ్ఛ భారతదేశానికి ఉందని ఆయన పేర్కొన్నారు. భారతదేశం ఎల్లప్పుడూ తన జాతీయ ప్రయోజనాల ఆధారంగానే నిర్ణయాలు తీసుకుంటుంది. భారతదేశంతో క్రెమ్లిన్ సహకారం ఏ రాజకీయ వాతావరణానికి లోబడి ఉండదని, భారతదేశం వంటి విశ్వసనీయ భాగస్వాములతో మాస్కో తన కట్టుబాట్లను ఎల్లప్పుడూ నిలబెట్టుకుంటుందని రష్యా అధ్యక్షుడు స్పష్టం చేశారు."మా ఇతర భాగస్వాములందరితో ఉన్నట్లే, భారతదేశంతో మా సహకారం కూడా రాజకీయ హెచ్చుతగ్గుల వల్ల ప్రభావితం కాదు. మేము భారతదేశానికి ఏమి సరఫరా చేయాలో, ఏమి చేయకూడదో ఎవరూ నిర్దేశించలేరు. మాకు ఎవరూ నిర్దేశించలేరు, అలా చేయడానికి ఎవరూ ప్రయత్నించరు," అని ఆయన అన్నారు.ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మారుతున్న పరిస్థితులను ప్రస్తావిస్తూ, ఆర్థిక పరిమాణం విషయంలో బ్రిక్స్ దేశాలు జీ7 దేశాలను అధిగమించాయని పుతిన్ అన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అభివృద్ధి చెందుతున్న దేశాలు అంతకంతకూ ముఖ్యమైన పాత్ర పోషిస్తుండగా, పాశ్చాత్య ఆర్థిక వ్యవస్థల వాటా నిరంతరం తగ్గిపోతోందని ఆయన చెప్పారు.ఆర్థిక గణాంకాలను పంచుకుంటూ, గత ఐదేళ్లలో ప్రపంచ స్థూల జాతీయోత్పత్తి వార్షిక వృద్ధిలో దాదాపు సగం (49%) బ్రిక్స్ దేశాల నుంచే వచ్చిందని, అయితే జి 7 కూటమి వాటా కేవలం 18%గా అంచనా వేయబడిందని పుతిన్ అన్నారు. కొనుగోలు శక్తి సమానత పి.పి.పి ఆధారంగా, ప్రపంచ జీడీపీలో బ్రిక్స్ వాటా 40% కాగా, జీ7 వాటా 29% కంటే తక్కువకు పడిపోయింది. 2020లోనే బ్రిక్స్ జీ7ను అధిగమించిందని, ఈ అంతరం నిరంతరం పెరుగుతోందని పుతిన్ పేర్కొన్నారు.




# శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న బీర్ల ఐలయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పుట్టిన రోజు సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయ సాంప్రదాయ ప్రకారం స్వాగతం పలికి, దర్శనం ప్రత్యేక పూజలు అనంతరం ప్రత్యేక ఆశీర్వచనం నిర్వహించి స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

# రైతులకు ఇష్టంలేని ఎరువులను బలవంతంగా అంటగట్టొద్దు : కలెక్టర్ ఇలా త్రిపాఠి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 06, నిజామాబాద్ జిల్లా :**
రైతులు ఏ ఎరువులు కోరితే వాటినే వారికి అమ్మాలని, దుకాణా దారులు తమకు నచ్చిన ఎరువులను రైతులకు బలవంతంగా అమ్మకూడదని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎరువుల దుకాణా యజమానులకు సూచించారు. ఈ మేరకు కలెక్టర్ శనివారం మీడియాకు ఓ ప్రకటనను విడుదల చేశారు. జిల్లాలోని ఎరువుల దుకాణాలు, వివిధ సంస్థల ద్వారా యూరియా, ఇతర ఎరువులు కొనే రైతులకు వారి అంగీకారం లేకుండా వేరే ఏ రకమైన ఇతర ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ఒత్తిడి చేయకూడదని హెచ్చరించారు. యూరియా ఎరువులు కొనుగోలు చేసేందుకు వచ్చే పలువురు రైతులకు నానో యూరియా కొనుగోలు చేయాలని కొంతమంది ఎరువుల దుకాణాదారులు, వివిధ సంస్థల వారు ఒత్తిడి చేస్తున్నట్లు జిల్లా యంత్రాంగం దృష్టికి వచ్చిందని ఆమె పేర్కొన్నారు. ఇలా యూరియా ఎరువులతో ముడిపెడుతూ ఇతర ఉత్పత్తులను కొనుగోలు చేయాలని రైతులను బలవంతం చేయడం ఎంతమాత్రం సమంజసం కాదన్నారు. రైతులు కోరిన ఎరువులను మాత్రమే వారికి అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ నిబంధనలు అతిక్రమిస్తూ రైతులకు ఇష్టం లేని ఎరువులను వారిచే కొనుగోలు చేసేలా ఒత్తిడి చేస్తే తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

# ఇద్దరు చైన్ స్నాచర్ ల అరెస్ట్: డీఎస్పీ సైదా నాయక్



**హైదరాబాద్ పల్స్ న్యూస్,జహీరాబాద్, జూన్ 6:**
ఒంటరి మహిళలే లక్ష్యంగా బంగారం దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు చైన్ స్నాచర్ లను హద్నూర్ పోలీస్ లు శనివారం నాడు అరెస్ట్ చేశారు. సంగారెడ్డి జిల్లా హద్నూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ దోమ సుజిత్ తెలిపిన కథనం ప్రకారం ఈ నెల 01 వ తేదీన న్యాల్కల్ మండలంలోని ముంగి, బసంతపూర్ గ్రామాలలో ఒంటరిగా ఉన్న ఇద్దరు మహిళల మెడలో నుండి రెండు తులాల మేర బంగారాన్ని దోచుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నమ్మ దగిన సమాచారం మేరకు మండలం లోని గంగ్వార్ చౌరస్తా వద్ద నాకా బంది నిర్వహించి నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి 15 గ్రాముల బంగారం తో పాటు 15 వేల రూపాయలు, చోరీకి ఉపయోగించిన పల్సర్ బైక్ ను సైతం స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్ చేశారు. సంఘటన జరిగిన నాలుగు రోజుల్లోనే నిందితులను పట్టుకున్న ఎస్ఐ, దోమ సుజిత్, క్రైం సిబ్బంది ఆనంద్, ఓందేవ్, స్టేషన్ సిబ్బంది రవి, మహేష్ లను డి ఎస్ పి సైదానాయక్, సిఐ హన్మంతు అభినందించారు.

# ఐలయ్యకు జన్మదినం సందర్భంగా నోటు పుస్తకాలు అందజేసిన ఉప్పల రమేష్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జన్మదినం పురస్కరించుకొని రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ బీర్ల ఐలయ్యకు నోటు పుస్తకాలు పెన్నులు అందజేశారు. శనివారం బీర్ల ఐలయ్యను నేరుగా కలసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి తనవంతు బాధ్యతగా నోటు పుస్తకాలను పెన్నులను అందజేశారు. సంతోషం వ్యక్తం చేసిన బీర్ల ఐలయ్య ఉప్పల రమేష్ ను శాలువాతో సత్కరించి అభినందించారు. రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి సోషల్ మీడియా కన్వీనర్ ఇంజ నరేష్ ల ఆధ్వర్యంలో అందజేయగా రాజపేట మండలం సింగారం గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# పిఎం శ్రీ స్కూళ్లలో అంగన్వాడీ టీచర్లను నియమించాలని వినతి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండల కేంద్రంలో ప్రీ ప్రైమరీ పిఎం శ్రీ స్కూళ్లలో అంగన్వాడీ టీచర్స్ ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ... శనివారం రాజపేట తహసిల్దార్ వల్లపు ప్రదీప్, మండల విద్యాధికారి చందా రమేష్, మండల కేంద్రమైన గ్రామ సర్పంచ్ కోయ మధు లకి అంగన్వాడీ టీచర్లు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అంగన్వాడీ అధ్యక్షురాలు బూరుగు సప్న, మండల నాయకులు భాగ్యలక్ష్మి, భారతి, చంద్రకళ, రజిత, సుజాత, వసంత, సోనీ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రొటెం చైర్మన్ వెన్నవరం భూపాల్ రెడ్డి 60వ వివాహ వార్షికోత్సవం


### కేసీఆర్ దంపతులను కలిసిన కుటుంబ సభ్యులు




**రామచంద్రపురం, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 06:** తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రొటెం చైర్మన్ వెన్నవరం భూపాల్ రెడ్డి గారు తన సతీమణి శ్రీమతి గీతా భూపాల్ రెడ్డి తో కలిసి 60వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్), శ్రీమతి శోభా దంపతులను తన కుటుంబ సభ్యులతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్, శోభా కేసీఆర్ భూపాల్ రెడ్డి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. భూపాల్ రెడ్డి కుటుంబం పార్టీకి అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ, భవిష్యత్‌లో వెన్నవరం కుటుంబానికి సముచితమైన రాజకీయ బాధ్యతలు, ఉన్నత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వి. ఆదర్శ్ రెడ్డి, భారతీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి, భూపాల్ రెడ్డి కుమారుడు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే

# బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకలు









**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని బీర్ల నిలయం వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఉదయం నుంచే అభిమానులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో హాజరై జన్మదిన వేడుకలను ఉత్సాహభరితంగా జరిపారు. జన్మదిన సందర్భంగా బీర్ల ఐలయ్య ఉదయం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు అందుకున్నారు. తర్వాత యాదగిరిగుట్ట పట్టణంలోని బీర్ల నిలయం వద్ద నిర్వహించిన వేడుకల్లో భాగంగా, శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అర్చకులు బీర్ల ఐలయ్యకి ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులకు నిత్యావసర ఆహార సరుకులను పంపిణీ చేశారు. అనంతరం రాష్ట్ర, ఆ ల ే ం ు నియోజకవర్గం, నలుమూలల నుండి భారీ సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు, నాయకుల సమక్షంలో జన్మదిన వేడుకలు అట్టహాసంగా కొనసాగాయి. అభిమానులు ఏర్పాటు చేసిన భారీ క్రేన్ గజమాలతో బీర్ల ఐలయ్యని ఘనంగా సత్కరించారు. సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించగా, పలువురు యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అదేవిధంగా విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ చేసి వారి విద్యాభివృద్ధికి తన సహకారాన్ని తెలియజేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు బీర్ల నిలయం వద్ద అభిమానులు, ప్రజలు, కార్యకర్తల రాకపోకలతో ప్రాంతం జనసంద్రంగా మారింది. జన్మదిన వేడుకలు ఆనందోత్సాహాల మధ్య వైభవంగా సాగాయి. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ బంద్రు శోభారాణి, అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు, జాయింట్ కలెక్టర్ వెంకారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, వివిధ మండలాల సర్పంచులు, మున్సిపల్ చైర్‌పర్సన్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆగని అక్రమ సెల్లార్ నిర్మాణం.!

**ఎంపీఓ, డిఎల్పిఓ, టిపిఓ పట్టించుకోరా?**


**పంచాయతీ అధికారుల మాటలు లెక్కచేయని అక్రమ నిర్మాణదారులు**

**నిద్ర అవస్థలో పంచాయతీరాజ్ శాఖ అధికారులు.!**

**రోడ్లపైనే వాహనాలు నిలుపుతూ అక్రమ నిర్మాణాలు పట్టించుకోని ట్రాఫిక్**

**అక్రమ సెల్లార్ తెలిసినా పట్టించుకోని అధికారులు**





**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 06, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో అక్రమ నిర్మాణాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. మాకేం తెలవదు మమ్మల్ని ఏమి అడగద్దు అన్నట్టుగా వ్యవహరిస్తున్న పంచాయతీ మండల జిల్లా అధికారులు. విద్యానగర్ మెయిన్ రోడ్డు పక్కనే బఫర్ జోన్ లో బహుళ అంతస్తుల నిర్మాణాలు అక్రమ సెల్లార్ నిర్మాణాలు 1/70 గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ అధికారుల రాజకీయ నాయకుల అండదండలతో కొనసాగుతున్నాయి బఫర్ జోన్ లో సెల్లర్ నిర్మాణాలు చేపడుతూ పంచాయతీ అధికారుల మాటలు లెక్కచేయకుండా అంతా మా ఇష్టం మేము ఎవరు చెప్పినా వినం అన్నట్టుగా నిర్మాణాలు జరుగుతున్నాయి. ఈ అక్రమ నిర్మాణాలతో రోడ్లపైనే వాహనాలు నిలుపుతూ ప్రజలకు అసౌకర్యాలు కల్పిస్తున్నారు. ఆయన ట్రాఫిక్ వారు గాని పోలీస్ సిబ్బంది గాని ఇటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. అక్రమ నిర్మాణాల కట్టడాల జరుగుతున్నాయి ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే దానికి బాధ్యులు ఎవరు? రేపు వర్షాలు వస్తే మామూలుగానే రోడ్లన్నీ జలమైపోతాయి. ఒక గంట సేపు వర్షం పడితే చెరువులను తలపించే విధంగా రోడ్లు జలమైపోయి ఉంటాయి. ఈ సెల్లార్ నిర్మాణంతో వర్షపు నీరు చేరి పక్కన బిల్డింగులు నానిపోయి కూలితే పరిస్థితి ఏమిటి? ప్రమాదం జరిగాక పరుగులు పెడతారా ప్రమాదం జరగకముందే అరికట్టారా ఒక్కసారి ఉన్నతాధికారులు ఆలోచించాల్సిన అవసరం ఉన్నది. రేపు రాబోయే వర్షాలలో కచ్చితంగా ప్రమాదం జరిగే సూచనలు ఎక్కువగా ఉన్నాయి ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ సెల్లర్ జి ప్లస్ త్రీ నిర్మాణాలను నిలుపుదల చేయాలని కోరుతున్న ప్రజలు.

# గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి అండగా కాంగ్రెస్ నాయకులు

**భక్తుల ఆరాధనా కేంద్రం అభివృద్ధికి రూ.25 వేల విరాళం అందచేసిన మాలోత్ నెహ్రూ నాయక్**
**సమాజ సేవతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహకారం అందిస్తున్న నాయకత్వ**



**హైదరాబాద్ పల్స్, జూన్ 06, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**
డోర్నకల్ పట్టణంలోని యాదవుల ఆరాధ్య దైవం శ్రీ గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణ పనులకు కాంగ్రెస్ నాయకులు తమ వంతు సహకారాన్ని అందించారు. రాష్ట్ర ఫైనాన్స్ సభ్యుడు మాలోత్ నెహ్రూ నాయక్ రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని అందించగా, ఆ మొత్తాన్ని డోర్నకల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాలా సుమేర్ జైన్ ,శనివారం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ప్రస్తుతం ఆలయ నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో భక్తులు, దాతలు, సామాజిక సేవకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకారం అందిస్తున్నారని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో మాలోత్ నెహ్రూ నాయక్ అందించిన విరాళం ఆలయ నిర్మాణ పనులకు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, గంగమ్మ తల్లి ఆలయం కేవలం ఒక ప్రార్థనా మందిరం మాత్రమే కాదని, యాదవ సమాజ ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలిచే పవిత్ర క్షేత్రమని అన్నారు. భక్తుల సౌకర్యార్థం అన్ని వసతులతో ఆలయాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కమిటీ సభ్యులు కృషి చేస్తున్నారని, అలాంటి కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించిన మాలోత్ నెహ్రూ నాయక్‌కు, విరాళాన్ని అందజేసిన కాలా సుమేర్ జైన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజాప్రయోజన కార్యక్రమాలతో పాటు ధార్మిక కార్యక్రమాలకు కూడా కాంగ్రెస్ నాయకులు అండగా నిలవడం అభినందనీయమన్నారు. గంగమ్మ తల్లి ఆలయం నిర్మాణం పూర్తయితే డోర్నకల్ ప్రాంత భక్తులకు మరింత ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడుతుందని, భవిష్యత్ తరాలకు ఈ ఆలయం ఒక ఆధ్యాత్మిక వారసత్వంగా నిలుస్తుందని కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. ఆలయ నిర్మాణానికి మరిన్ని దాతలు ముందుకు వచ్చి సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం గంగమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థనలు నిర్వహించారు

# ఉపాధి హామీ కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ...

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం దూదివేకటపురం గ్రామ యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు గొడిశెల నగేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జన్మదినం సందర్భంగా ఉపాధి హామీ కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఉపాధి కూలీలు అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారుడు, కార్మిక హక్కుల పోరాట యోధుడు జీ. ఎల్లయ్య 85వ జయంతి ఉత్సవాలు



**తెల్లాపూర్, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 06:** పటాన్‌చెరు నియోజకవర్గం తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని జీ. ఎల్లయ్య ఎన్‌క్లేవ్‌లో తెలంగాణ ఉద్యమకారుడు, ప్రముఖ కార్మిక నాయకుడు, భేల్ యూనియన్ మాజీ నాయకుడు శ్రీ జీ. ఎల్లయ్య గారి 85వ జయంతి సందర్భంగా విగ్రహ ప్రతిష్టాపన, కాలనీ నామకరణం మరియు పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాలు జీ. ఎల్లయ్య కుమారుడు విజయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు హాజరై శ్రీ జీ. ఎల్లయ్య గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రోటెం చైర్మన్ వి. భూపాల్ రెడ్డి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వి. ఆదర్శ్ రెడ్డి, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, భేల్ యూనియన్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శ్రీ జీ. ఎల్లయ్య తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా, కార్మికుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన గొప్ప నాయకుడని కొనియాడారు. భేల్ యూనియన్ నాయకుడిగా అనేక సార్లు విజయం సాధించి కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారని గుర్తు చేశారు. సాధారణ కార్మికుడిగా ప్రారంభించి వేలాది మంది కార్మికులకు అండగా నిలిచిన ఎల్లయ్య గారి సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి, సేవా



భావం భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపూర్ మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య , అమీన్‌పూర్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, తెల్లాపూర్ డివిజన్ మాజీ అధ్యక్షులు దేవేందర్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు లచ్చిరాం నాయక్, బాబ్జి, కాంజర్ల శ్రీశైలం, బీఆర్ఎస్ యువ నాయకులు సాయి చరణ్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నారాయణ రెడ్డి, జగన్నాథ్ రెడ్డి, దయాకర్ రెడ్డి, పాండు, కాటా సునీత, రామకృష్ణ మరియు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా కార్పొరేషన్‌ను అభివృద్ధి చేసుకుందాం

**మౌలిక సదుపాయాల కల్పనకు పాలకవర్గం నిరంతరం కృషిచేయాలి**

**సమిష్టి నిర్ణయాలతో సమస్యలు లేని కార్పొరేషన్‌గా నగరాన్ని తీర్చిదిద్దుదాం**

**పట్టణ సమగ్ర శ్రేయస్సు కోసం కట్టుబడి ఉంటా**

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 06, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
ప్రణాళికాబద్ధంగా కార్పొరేషన్‌ను అభివృద్ధి చేసుకోవాలని, ప్రతి డివిజన్‌లోనూ ప్రజల అవసరాలను గుర్తించి ముందుకు సాగాలని సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ కౌన్సిల్ సమావేశం మేయర్ మూడ్ గణేష్ అధ్యక్షతన శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశానికి కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నగర పరిధిలో ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులను ప్రజాప్రతినిధులను ఆదేశించారు. ప్రధానంగా ఎండకాలం దృష్ట్యా త్రాగునీటి సమస్య పరిస్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్య తీవ్రంగా వున్నచోట ట్యాంకర్ల ద్వారా ప్రత్యామ్యాన ఏర్పాట్లు చేయాలనీ, ప్రజల కనీస మౌలిక సదుపాయాల కల్పనకు పాలకవర్గం నిరంతరం కృషి చేయాలనీ సూచించారు. పతాకంకు సంబంధించి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, పనులు పూర్తయితే కార్పొరేషన్లో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిస్కారం లభిస్తుందన్నారు. ప్రస్తుతం కార్పొరేషన్లో సిబ్బంది కొరత వేధిస్తోందని, త్వరలోనే ఉన్నతాధికారులతో మాట్లాడి అదనపు సిబ్బందిని పెంచేలా చూస్తామన్నారు. విద్యుత్, పారిశుద్ధ్యం, అంతర్గత రోడ్లు,



మురుగు కాలువల డ్రైన్లు తదితర దీర్ఘకాలిక సమస్యల పరిస్కారంపై తాము ఇప్పటికే ప్రేత్యేక ద్రుష్టి సారించామని స్పష్టం చేశారు. ఎలాంటి సమస్యలు లేని ఆదర్శ కార్పొరేషన్ గా కొత్తగూడెం కార్పొరేషన్ ను తీర్చిదిద్దేందుకు అందరం కలిసికట్టుగా శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, కార్పొరేషన్ అభివృద్ధికి తాము ఎల్లప్పుడూ కట్టుబడి వున్నానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్ సాధించిన కవలలు హర్షిత్ షాన్ పాల్, ఇవాన్ పాల్




**పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 06 :**
సంగారెడ్డికి చెందిన 9 సంవత్సరాల చిన్నారులు హర్షిత్ షాన్ పాల్, హర్షిత్ ఐవన్ పాల్ కీబోర్డ్ వాయిద్యంలో తమ ప్రతిభను చాటుతూ గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించారు. చిన్న వయస్సులోనే సంగీతంపై ప్రత్యేక ఆసక్తి చూపిన ఈ చిన్నారులు అరుదైన ఘనతను సాధించడం పలువురి ప్రశంసలు అందుకుంది. ఫిబ్రవరి 2, 2026న సికింద్రాబాద్‌లోని జోరాస్ట్రియన్ క్లబ్‌లో నిర్వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డు కార్యక్రమంలో 22 దేశాల నుంచి వచ్చిన సుమారు 2000 మంది కీబోర్డ్ వాయిద్యకారులు పాల్గొన్నారు. వీరిలో 777 మంది వాద్యకారులు ఒక గంట పాటు ఏకకాలంలో కీబోర్డ్ వాయించి గిన్నిస్ రికార్డు సాధించగా, వారిలో హర్షిత్ షాన్ పాల్, హర్షిల్ ఐవన్ పాల్ కూడా స్థానం సంపాదించారు. ఈ ఘనతను పురస్కరించుకుని మే 29, 2026న గిన్నిస్ అచీవర్స్ మీట్ నిర్వహించి, రికార్డు సాధించిన విద్యార్థులకు హల్లెల్ మ్యూజిక్ స్కూల్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ పాస్టర్ ఆగస్టిన్ దండింగి సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం జూన్ 4, 2026న ఓయూ ఆర్ట్స్ కాలేజీ ముందు గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించిన హర్షిత్ షాన్ పాల్, హర్షిల్ ఐవన్ పాల్‌తో పాటు హల్లెల్ మ్యూజిక్ స్కూల్ విద్యార్థులను పీసీసీ ప్రచార కమిటీ సభ్యులు వరంగల్ రవి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, సంగీత గురువులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారుల తల్లిదండ్రులు మాట్లాడుతూ, ఈ ప్రయాణం హల్లెల్ మ్యూజిక్ స్కూల్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ పాస్టర్ ఆగస్టిన్ దండింగి చూపిన దూరదృష్టితో ప్రారంభమైందని అన్నారు. ఆగస్టిన్ దండింగి ఉచిత కీబోర్డ్ తరగతులను ప్రారంభించారని, చిన్నారుల్లోని ప్రతిభను గుర్తించి నిరంతరం ప్రోత్సహించారని తెలిపారు. ప్రోత్సాహం వల్లే ఈ చిన్నారులు గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించే స్థాయికి ఎదిగారని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. హర్షిత్ షాన్ పాల్, హర్షిల్ ఐవన్ పాల్ సంగీత రంగంలో మరింతగా ఎదిగి, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ గుర్తింపులు సాధించి హైదరాబాద్‌కు, తెలంగాణకు, మన దేశం భారతదేశానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.

## జమ్ము కశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే..

# ఐరాసలో పాక్ తీరును ఎండగట్టిన భారత్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 06, సెంట్రల్ బ్యూరో :**
ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల్లో దాయాది పాకిస్థాన్ తీరును భారత్ మరోసారి తీవ్రంగా ఎండగట్టింది. ఐరాసలో పాక్ మరోసారి జమ్ము కశ్మీర్ అంశాన్ని లేవనెత్తగా.. భారత్ తీవ్రంగా స్పందించింది. భారత్ అంతర్గత వ్యవహారాల్లో ఇస్లామాబాద్ పదేపదే జోక్యం చేసుకుంటోందని మండిపడింది. కశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనని ఈ సందర్భంగా స్పష్టం చేసింది.ఐరాస భద్రతా మండలి వార్షిక నివేదికపై జరిగిన చర్చలో పాకిస్థాన్ శాశ్వత ప్రతినిధి అసీమ్ ఇఫ్తిఖార్ అహ్మద్ జమ్ము కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించారు. వెంటనే స్పందించిన ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీష్.. జమ్ము కశ్మీర్ ఇప్పటికీ, ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనని స్పష్టం చేశారు. తప్పుడు, పక్షపాతంతో కూడిన కథనాలను ప్రచారం చేయొద్దంటూ ఇస్లామాబాద్‌ను హెచ్చరించారు. జమ్ము కశ్మీర్‌కు సంబంధించిన అన్ని విషయాలూ పూర్తిగా భారత్ అంతర్గత వ్యవహారాలని పునరుద్ఘాటించారు. “జమ్ము కశ్మీర్ ఇప్పటికీ, ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే. దీనికి విరుద్ధంగా చేసే ఎలాంటి వాదనలైనా నిరాధారమైనవి. అవి చారిత్రక వాస్తవాలకు పూర్తిగా విరుద్ధం. పాకిస్థాన్ తరచూ చేసే అబద్ధపు ప్రచారాలు, ఆరోపణలు ఈ వాస్తవాన్ని ఏమాత్రం మార్చలేవు” అని హరీశ్ తేల్చిచెప్పారు. అంతేకాదు పాక్ తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఐరాస వేదికలను ఇస్లామాబాద్ తన రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించడం అలవాటుగా మార్చుకుందని మండిపడ్డారు. భద్రతా మండలిలో సభ్యదేశంగా ఉండటం అంటే ప్రపంచ శాంతి, భద్రత పరిరక్షణలో కీలక పాత్ర పోషించడం అని తెలిపారు. అలాంటి స్థానాన్ని పక్షపాతపూరిత, తప్పుడు ప్రచారాలకు వేదికగా మార్చడం బాధ్యతారాహిత్యం అని పర్వతనేని హరీష్ వ్యాఖ్యానించారు. కాగా, పాకిస్థాన్ ప్రస్తుతం ఐరాస భద్రతా మండలిలో తాత్కాలిక సభ్యదేశంగా కొనసాగుతోన్న విషయం తెలిసిందే.



# సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి లను కలిసి ఆశీస్సులు తీసుకున్న బీర్ల ఐలయ్య


**ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానన్న సీఎం రేవంత్ రెడ్డి హామీ**



హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, తెలంగాణ రాష్ట్ర రోడ్లు & భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. తన జన్మదినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, ఆలేరు నియోజకవర్గ ప్రగతి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై పలు విషయాలు చర్చించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బీర్ల ఐలయ్యకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు మరింత సేవ చేసేలా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అలాగే ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న బీర్ల ఐలయ్య సేవలను ఈ సందర్భంగా అభినందించారు.



# భారత్‌లో అందుబాటులోకి ఈ-85 పెట్రోల్.. దీని ప్రత్యేక ఏంటంటే?




**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 06, సెంట్రల్ డెస్క్:**
భారత్‌లోకి కొత్తరకం పెట్రోల్ అందుబాటులోకి వచ్చింది. అదే జు-85 పెట్రోల్.. ప్రస్తుతం ఈ పెట్రోల్ ను ఢిల్లీలో అందుబాటులోకి తీసుకువచ్చారు. సీఎన్‌జీ కంటే తక్కువ ధరలో ఈ పెట్రోల్ అందుబాటులో ఉండటం విశేషం. దీనిని లీటర్ రూ.82కు అమ్ముతున్నారు. ఇది సాధారణ పెట్రోల్ కంటే భిన్నమైన ఒక ఇథనాల్ బ్లెండెడ్ ఫ్యూయల్. ప్రస్తుతం మనదేశంలో వాడే పెట్రోల్ లో ఇతనాల్ శాతం కేవలం 10 నుండి 20 శాతం మాత్రమే ఉంటుంది. కానీ ఈ ఈ-85 ప్రెట్రోల్ లో 85శాతం ఇథనాల్ ఉంటే, 15శాతం గ్యాసోలిన్ ఉంటుంది. ఇథనాల్ ఎక్కువగా ఉండటం వల్ల ఇది ఎకో ఫ్రెండ్లీగా ఉంటుంది. ఇథనాల్ అనేది చెరుకు, మొక్కజొన్న నుండి తయారు అవుతుంది. కాబట్టి సాధారణ పెట్రోల్ తో పోలిస్తే ఈ జు-85 తక్కువ కార్బన్ మోనాక్సైడ్, గ్రీన్ హౌస్ వాయువులను విడుదల చేస్తుంది. దీని వల్ల కాలుష్యం తగ్గుతుంది. అంతే కాకుండా దీనికి అధిక ఆక్టేన్ రేటింగ్ ఉంటుంది. ఆక్టేన్ రేటింగ్ ఎక్కువగా ఉంటే ఇంజిన్‌లో నాకింగ్ సమస్య ఉండదు. ఈ పెట్రోల్ వాడకం వల్ల ఇంజిన్ శక్తి పెరుగుతుంది. అందువల్ల రేసింగ్ కార్లు, హై పెర్ఫామెన్స్ ఇంజిన్లలో దీనిని వాడేందుకు ఇష్టపడుతుంటారు. ఇథనాల్ కు త్వరగా ఆవిరి అయ్యే గుణం ఉండటం వల్ల ఇంజిన్ లోపల ఉష్ణోగ్రత తక్కువగా ఉంటుంది. ఇది ఇంజిన్ వేడెక్కకుండా కాపాడుతుంది. ఇక ఇథనాల్ లో పెట్రోల్ కంటే తక్కువ శక్తి ఉంటుంది. కాబట్టి మైలేజీ కూడా 20 నుండి 30 శాతం వరకు తగ్గే అవకాశం ఉంది. అంతే కాకుండా సాధారణ పెట్రోల్ ఇంజిన్లలో దీనిని వాడలేము. దీనికోసం ప్రత్యేకంగా తయారు చేసిన ఫ్లెక్స్-ఫ్యూయల్ వాహనాలు అవసరం అవుతాయి. ఈ ఇంజిన్లు పెట్రోల్ లేదా ఈ-85 రెండింటితోనూ నడవగలవు. ఇక వాతావరణ కాలుష్యం దృష్ట్యా భారత్ సైతం దీని వాడకాన్ని పెంచేలా ప్రోత్సహించాలని చూస్తోంది.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం.. సర్పంచ్ పి. విమల శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాద్ పల్స్ న్యూస్, జహీరాబాద్, జూన్ 06: మండలంలోని హుగ్గెల్లి గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కారం సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ గ్రామ సభ ఘనంగా జరిగింది. సర్పంచ్ పట్లోళ్ళ విమల శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహేందర్ రెడ్డి, డిఎస్పీ సైదా,ఎస్ఐ కాశీనాథ్ గార్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అన్ని శాఖల సమన్వయంతో ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని వక్తలు పేర్కొన్నారు. గ్రామ సభలే ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు ఉత్తమ వేదికలని విద్య, వైద్యం పారిశుద్ధ్యం వంటి రంగాల్లో ప్రజల భాగస్వామ్యం అవసరమని వారు స్పష్టం చేశారు. ముఖ్యంగా రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని, అంటువ్యాధుల నివారణకు ప్రతి కుటుంబం తడి–పొడి చెత్తను వేరుగా సేకరించాలని, గ్రామాల్లో సాలిడ్ అండ్ లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. రైతులకు పంట మార్పిడి విధానాలు, వ్యవసాయ శాఖ సూచించే శాస్త్రీయ సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, డిజిటల్ తరగతులు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులను కోరారు. అలాగే, ఓటరు జాబితా సవరణలో అర్హులైన ప్రతి ఒక్కరూ పేరు నమోదు చేసుకోవాలని, మహిళల భద్రత కోసం ఏర్పాటు చేసిన షీ టీమ్స్ సేవలను ఆపద సమయంలో వినియోగించుకోవాలని డిఎస్పీ సైదా సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆహార పదార్థాలను న్యూస్ పేపర్ లో చుట్టి ఇవ్వడం నిషేధం: కేంద్రం సంచలన ఆదేశాలు




హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 06, సెంట్రల్ బ్యూరో :
సాధారణంగా మనకు రోడ్ సైడ్ దొరికే ఫుడ్ ను అక్కడి విక్రేతలు న్యూస్ పేపర్ లో చుట్టి ఇవ్వడం అలవాటుగా మారిపోయింది. మనం కూడా అవేమీ పట్టించుకోకుండా తినేస్తుంటాం. ఇలా చాలా ప్రాంతాల్లో జరుగుతూ ఉంటుంది. అలాగే టిఫిన్ సెంటర్ల వద్ద కూడా పార్శిల్ సమయంలో టిఫిన్స్ ను న్యూస్ పేపర్ లో చుట్టి ఇస్తుంటారు విక్రేతలు. అయితే తాజాగా కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆహార పదార్థాలను న్యూస్ పేపర్ లో చుట్టి ఇవ్వడం నిషేధం అని పేర్కొంది.ఆహార పదార్థాలను వార్తాపత్రికలలో చుట్టి ఇవ్వడం నిషేధమని తాజాగా ఎఫ్ఎస్ఎస్ఏఐ స్పష్టం చేసింది. వార్తాపత్రికల్లో ముద్రించే సిరా ఆరోగ్యానికి చాలా హానికరం అని పేర్కొంది. అందుకే ఈ విధానాన్ని వెంటనే నిలిపివేయాలని ఆహార వ్యాపారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. వార్తాపత్రికల సిరాలో సీసం వంటి భారీ లోహాలు ఉంటాయి. ఇవి ఆహారంలో కలిసి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి. పత్రికలను రవాణా చేసేటప్పుడు వాటికి దుమ్ము, ధూళి అంటుకుంటాయి. దీనివల్ల ప్రమాదకర బ్యాక్టీరియా ఆహారంలోకి చేరే అవకాశం ఎక్కువగా ఉంది.

**ఆంక్షల అమలు:**
ముంబైలో ఒక వడపావ్ వ్యాపారీ వార్తాపత్రికలను వాడటాన్ని అధికారులు గుర్తించారు. దీనిపై తనిఖీలు చేసి వెంటనే చర్యలు తీసుకున్నారు. ఈ నిబంధన రెస్టారెంట్లు, చిన్న తినుబండారాల దుకాణాలు, క్యాటరింగ్ సంస్థలకు వర్తిస్తుంది. అందరూ ఈ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది.ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్(ప్యాకేజింగ్) నిబంధనలు 2018 ప్రకారం ఇది ఇప్పటికే నిషేధితం. వేయించిన పదార్థాల నుండి నూనె పీల్చుకోవడానికి కూడా వార్తాపత్రికలను వాడకూడదు. ఎఫ్ఎస్ఎస్ఏఐ గతంలోనే దీనిపై హెచ్చరికలు జారీ చేసింది.ఆహార వ్యాపారులు అనుమతించిన నాణ్యమైన ప్యాకేజింగ్ మెటీరియల్స్ మాత్రమే వాడాలి. అపరిశుభ్రమైన ప్యాకేజింగ్ ఉన్న ఆహారాన్ని కొనవద్దని వినియోగదారులకు సూచించారు. రాష్ట్ర అధికారులతో కలిసి ఎఫ్ఎస్ఎస్ఏఐ ఈ నిబంధనలను దేశవ్యాప్తంగా అమలు చేస్తోంది.

# నార్వే చెస్ టోర్నీ టైటిల్ విజేతగా ప్రజ్ఞానంద రికార్డు.. ప్రధాని మోడీ అభినందనలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 06, సెంట్రల్ డెస్క్:** భారత యువ గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద సరికొత్త చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. నార్వే రాజధాని అయిన ఒస్లోలో జరిగిన నార్వే చెస్ 2026 టోర్నమెంట్లో జర్మనీకి చెందిన విన్సెంట్ కీమర్ పై చివరి రౌండ్ లో ఘనవిజయం సాధించి .. టైటిల్ ను అందుకున్న తొలి భారతీయుడిగా రికార్డు సృష్టించాడు. దీంతో ప్రజ్ఞానందపై యావత్ దేశం ప్రశంసల జల్లు కురిపిస్తోంది. ప్రధాని నరేంద్రమోడీ సహా పలువురు ప్రముఖులు ప్రజ్ఞానందను అభినందించారు. ప్రజ్ఞానంద అందుకున్న ఈ విజయాన్ని ఒక అద్భుతమైన మైలురాయిగా అభివర్ణిస్తూ.. మోడీ ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపారు. "అద్భుతమైన విజయాన్ని సాధించిన ప్రజ్ఞానందకు నా హృదయపూర్వక అభినందనలు. నిరంతర ప్రతిభకు ఈ మైలురాయి ఒక నిదర్శనం. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను. " అని మోడీ ట్వీట్లో పేర్కొన్నారు. ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, తమిళనాడు సీఎం జోసెఫ్ విజయ్, క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్, చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్, పారిశ్రామికవేత్తలు ఆనంద్ మహీంద్రా, గౌతమ్ అదానీలు సైతం ప్రజ్ఞానందను ప్రశంసలతో ముంచెత్తారు. తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ కూడా ప్రజ్ఞానంద ప్రదర్శనను ప్రశంసించారు. డిఫెండింగ్ ఛాంపియన్‌ను ఓడించి ఈ చారిత్రాత్మక టైటిల్‌ను సొంతం చేసుకోవడం తమిళనాడుకు, దేశానికి గర్వకారణమన్నారు. ఈ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ మాగ్నస్ కార్ల్‌సన్‌ను ప్రజ్ఞానంద రెండుసార్లు ఓడించడమే కాకుండా, వరుసగా నాలుగు విజయాలతో సరికొత్త రికార్డును లిఖించాడని సీఎం కొనియాడారు. అలాగే క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ ప్రజ్ఞానంద ఆటను 'మ్యాజికల్' అని అభివర్ణించారు. కేవలం 16 ఏళ్ల వయసులోనే, ఎంతో అనుభవజ్ఞుడైన మాగ్నస్ కార్ల్‌సన్‌ను ఓడించడం మామూలు విషయం కాదని, ప్రగ్‌కు ఉజ్వల భవిష్యత్తు ఉండాలని సచిన్ ఆకాంక్షించారు.

# చేతులెత్తేసిన పాక్ ప్రభుత్వం! చుక్క నీరు.. యూనిట్ కరెంట్ కూడా కష్టమేనా?



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 06 :**
పాకిస్తాన్ నీటి వనరుల అభివృద్ధి ప్రాజెక్టుల భవితవ్యం రాబోయే ఆర్థిక సంవత్సరంలో తీవ్ర ఆర్థిక అనిశ్చితిలో చిక్కుకుంది. దేశవ్యాప్తంగా చేపట్టిన కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కొనసాగింపుపై నిధుల కొరత కారణంగా నీలినీడలు కమ్ముకుంటున్నాయి. 'ది ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్' నివేదిక ప్రకారం.. వివిధ అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం ప్రతిపాదించిన బడ్జెట్ కేటాయింపులు, వాస్తవ అవసరాల కంటే చాలా తక్కువగా ఉన్నాయి. ఈ నిర్ణయం దేశంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.దేశంలోని నీటి ఎద్దడిని పరిష్కరించేందుకు, అభివృద్ధి పథకాల కోసం జల వనరుల మంత్రిత్వ శాఖ మొత్తం రూ. 969 బిలియన్ల నిధులు అవసరమని అంచనా వేసింది. అయితే, ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న పాక్ ప్రభుత్వం కేవలం 179 బిలియన్ పాకిస్థానీ రూపాయల కేటాయింపులకే పరిమితమైంది. ఈ భారీ నిధుల కొరత, దేశంలోని నీటి సమస్యలను పరిష్కరించే విషయంలో ప్రభుత్వ చిత్తశుద్ధిని మరియు భవిష్యత్తు ప్రాజెక్టుల మనుగడను తీవ్రంగా ప్రశ్నార్థకం చేస్తోంది.

**ఒక్కటంటే ఒక్కటే కొత్త ప్రాజెక్టు!**
వచ్చే ఆర్థిక సంవత్సరపు అభివృద్ధి ప్రణాళికలో 41 ప్రాజెక్టులు కొనసాగుతుండగా, కొత్తగా కేవలం ఒక్క పథకానికి మాత్రమే బడ్జెట్‌లో చోటు దక్కింది. ప్రతిష్ఠాత్మక 'దియామెర్–భాషా డ్యామ్'కు అనుబంధంగా ఉండే జలవిద్యుత్ కేంద్రం కోసం ప్రభుత్వం కేవలం పి.కె.ఆర్ 500 మిలియన్లను కేటాయించింది. అదే సమయంలో ఈ ప్రాజెక్టు ప్రధాన అభివృద్ధి పనుల కోసం పి.కె.ఆర్ 25 బిలియన్లు, దానితో ముడిపడి ఉన్న భూసేకరణ ప్రక్రియ కోసం మరో పి.కె.ఆర్ 7 బిలియన్లను బడ్జెట్‌లో ప్రత్యేకంగా పొందుపరిచారు.

**మందగించనున్న డ్యామ్‌ల నిర్మాణం**
అవసరమైన నిధులలో కనీసం అయిదవ వంతు (20 శాతం) కంటే తక్కువ కేటాయించడం వల్ల.. డ్యామ్‌లు, జలవిద్యుత్, సాగునీటి నిర్వహణ ప్రాజెక్టుల అమలు ప్రక్రియ గణనీయంగా మందగించే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నిధుల అంతరం దేశంలోని పెరుగుతున్న నీటి, విద్యుత్ అవసరాలను తీర్చడంలో పెద్ద అడ్డంకిగా మారడమే కాకుండా, ప్రాజెక్టులు సకాలంలో పూర్తి కాకుండా జాప్యం కలిగిస్తుందని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ఆర్థిక గడ్డుకాలానికి నిదర్శనం**
వ్యవసాయం, పరిశ్రమలకు జల మౌలిక సదుపాయాలు అత్యంత ప్రాధాన్యత కలిగినవి అయినప్పటికీ, దేశ ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థపై పెరుగుతున్న ఒత్తిడి పెట్టుబడి సామర్థ్యాన్ని దారుణంగా పరిమితం చేస్తోంది. నిధుల కొరత, అభివృద్ధి లక్ష్యాల మధ్య పెరుగుతున్న ఈ భారీ వ్యత్యాసం పాకిస్తాన్ ఎదుర్కొంటున్న ప్రస్తుత ఆర్థిక గడ్డుకాలాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తోంది. నీటి రంగంలో సరైన పెట్టుబడులు లేకపోవడం దేశ దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళికలను కోలుకోలేని దెబ్బ తీస్తుందని ఆర్థిక విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

# నైజర్‌లో అత్యంత ఘోరమైన విషాదం... తాగటానికి నీళ్ళు లేక 49మంది మృతి!



**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 06 :**
నీరు ప్రాణాధారం. అటువంటి నీరు లేకుండా మనిషి ప్రాణాలే నిలువునా పోతాయి. తాజాగా 49మంది తాగటానికి నీరు లేక ప్రాణాలు పోగొట్టుకున్న ఘటన ప్రతీ ఒక్కరి మనసుకు బాధ కలిగించటమే కాదు నీరు అవసరాన్ని ఆలోచించేలా చేస్తుంది. పశ్చిమాఫ్రికా దేశమైన నైజర్‌లో అత్యంత ఘోరమైన విషాదం చోటుచేసుకుంది.

**నీరు లేక 49మంది మృతి**
సహారా ఎడారి గుండా ప్రయాణిస్తున్న ఒక ట్రక్కు మధ్యలో పాడైపోవడంతో, అందులోని ప్రయాణికులలో 49మంది తీవ్రమైన ఎండ వేడికి, తాగడానికి చుక్కనీరు దొరక్క ప్రాణాలు కోల్పోయారు. ఈ హృదయ విదారకఘటన నైజర్ సరిహద్దుల్లోని నిర్జన ప్రాంతంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. నైజర్ దేశానికి చెందిన కొందరు పౌరులు తమ బంధువులతో కలిసి ఒక పండుగ వేడుకల్లో పాల్గొనేందుకు పొరుగునే ఉన్న మాలి దేశానికి వెళ్లారు.

**సహారా ఎడారిలో ఆగిపోయిన ట్రక్**
ఉత్సవాలు ముగించుకుని తిరిగి ట్రక్కులో స్వదేశానికి వస్తుండగా, నైజర్ సరిహద్దు పట్టణమైన అసమాకాకు దాదాపు 80 కిలోమీటర్ల దూరంలో వీరి వాహనం మొరాయించింది. ఆ ప్రాంతం పూర్తిగా జనావాసాలకు దూరంగా, కనుచూపు మేరలో ఎవరూ లేని ఎడారి కావడంతో వారికి ఎలాంటి సహాయం అందలేదు. డ్రైవర్, ప్రయాణికులు ఎంత ప్రయత్నించినా ట్రక్కు బాగుపడలేదు. దీంతో వారంతా కొన్ని రోజుల పాటు అక్కడే ఉండిపోవాల్సి వచ్చింది.

**ప్రాణాలతో బయట పడాలని సాహసం చేసిన ఇద్దరు**
అప్పటికే ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం, వెంట తెచ్చుకున్న నీటి నిల్వలు పూర్తిగా అడుగంటడంతో ప్రయాణికులు దాహంతో అల్లాడిపోయారు. ఈ భయంకర పరిస్థితి నుండి ఎలాగైనా బయటపడాలని ఇద్దరు వ్యక్తులు ప్రాణాలకు తెగించి, సుమారు 50 కిలోమీటర్ల దూరం కాలినడకన ఎడారిలో ప్రయాణించి అసమాకా పట్టణానికి చేరుకున్నారు. వారు అక్కడి అధికారులకు సమాచారం అందించడంతో రెస్క్యూ టీమ్ వెంటనే ఘటనా స్థలానికి చేరుకుంది.

**49 మంది విగత జీవులుగా.. విషాదం**
అయితే అప్పటికే పరిస్థితి చేయి దాటిపోయింది. నిస్సహాయ స్థితిలో ఎండ దెబ్బకు, డీహైడ్రేషన్‌కు గురై ట్రక్కు చుట్టూ 49 మంది మరణించి పడి ఉన్నారు. సాధారణంగా ఆఫ్రికా నుండి ఐరోపా దేశాలకు అక్రమంగా వలస వెళ్లేవారు మాత్రమే ఇటువంటి ప్రమాదకరమైన ఎడారి మార్గాలను ఎంచుకుంటారని, గతంలోనూ ఇక్కడ ఆకలి, దాహంతో పలువురు మరణించారని స్థానిక యంత్రాంగం పేర్కొంది.

# భారత్ కు గుడ్ న్యూస్...గ్రీన్ కార్డు, వీసా రూల్స్ పై అమెరికా కోర్టు సంచలన తీర్పు..!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 06 :**
అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ లో భాగంగా పలు సంచలనాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. అమెరికా సరిహద్దులను పూర్తిగా నియంత్రించడంపై దృష్టి సారించారు. చట్ట విరుద్ధంగా అమెరికాలో ఉంటున్న వలవవాదలను తమ స్వదేశాలకు పంపించారు. అలాగే జాతీయ భద్రతకు ముప్పుగా భావించిన 39 దేశాల పౌరులపై కఠినమైన ప్రయాణ ఆంక్షలు విధించారు. వారికి వీసాలను నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేశారు. అలాగే ప్రపంచవ్యాప్తంగా దాదాపు అన్ని దేశాల నుంచి వచ్చే ఉత్పత్తులపై భారీగా సుంకాలు విధించారు.అమెరికా అంతర్గత పన్నుల విధానాన్ని సరళీకరిస్తూ, దేశీయ కంపెనీలకు భారీగా పన్ను రాయితీలు కల్పించే కొత్త చట్టాన్ని తీసుకొచ్చారు. అయితే ట్రంప్ తీసుకున్న దుందుడుకు నిర్ణయాలతో అమెరికా కోర్టులలో చట్టపరమైన సవాళ్లు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. అయితే తాజాగా ట్రంప్ పరిపాలన యంత్రాంగం గ్రీన్ కార్డులు, వీసాలపై విధించిన కొన్ని వివాదాస్పద ప రిమితులను అమెరికా ఫెడరల్ కోర్టు కొట్టివేసింది.గతంలో వాషింగ్టన్ డీసీలో జరిగిన ఒక కాల్పుల ఘటనను ఉటంకిస్తూ.. ట్రంప్ ప్రభుత్వం భద్రతా కారణాల దృష్ట్యా ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా, గల్ఫ్ ప్రాంతాలకు చెందిన 39 దేశాల పౌరులపై కఠినమైన ఆంక్షలు విధించింది. దీని ప్రకారం ఆయా దేశాల వలసదారుల గ్రీన్ కార్డులు, వర్క్ పర్మిట్ లు, ఆశ్రయం, పౌరసత్వ దరఖాస్తుల తుది నిర్ణయాలను అమెరికా ఇమ్మిగ్రేషన్ విభాగం నిరవధికంగా నిలిపివేసింది. ఈ మేరకు రోడ్ ఐలాండ్ లోని యూఎస్ డిస్ట్రిక్ట్ చీఫ్ జడ్జ్ జాన్ మెక్ కానెల్ ఈ ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా తప్పుబడుతూ కొట్టివేశారు.వలసవాదుల రూల్స్ ప్రకారం.. దరఖాస్తు చేసుకుని.. ఫీజులు చెల్లించి.. ఇంటర్వ్యూలకు హాజరైనప్పటికీ.. కేవలం వారు జన్మించిన దేశం కారణంగా వివక్ష చూపించడం చట్ట విరుద్ధమని, ఇది వలసవాదుల జీవితాలను తీవ్రమైన అనిశ్చితిలోకి నెట్టివేసిందని జడ్జి పేర్కొన్నారు. అయితే ఈ నిర్ణయం భారత్ కు గుడ్ న్యూస్ గా భావించవచ్చు.ఈ 39 దేశాల్లో భారత్ లేనప్పటికీ వివక్ష పూరిత విధానాలకు ఫెడరల్ కోర్టు అడ్డుకట్ట వేయడంతో గ్రీన్ కార్డు బ్యాక్ లాగ్ లో దశాబ్దాలుగా వేచి చూస్తున్న లక్షలాదిమంది భారతీయులకు ఒక రక్షణ కవచంలా పనిచేస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అమెరికాలో ఉంటూ చట్టబద్దంగా గ్రీన్ కార్డు కోసం అడ్జస్ట్ మెంట్ ఆఫ్ స్టేటస్ దరఖాస్తు చేసుకునేవారి హక్కులను ఈ తీర్పు సమర్థించింది. అలాగే వీసా రూల్స్ ను కఠినతరం చేస్తూ స్వదేశానికి వెళ్లి గ్రీన్ కార్డు తెచ్చుకోవాలనుకునే తరహా ప్రతిపాదనలకు ఈ తీర్పు బ్రేక్ వేసినట్లుగా



# ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మన పనితీరు ఉండాలి...!

- కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్
- కోహిర్ మున్సిపల్లో 99,రోజుల ప్రణాళిక సమావేశం
- కార్యక్రమంలో పాల్గొన్న వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు





**జహీరాబాద్, జూన్ 06,హైదరాబాద్ పల్స్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికల కార్యక్రమంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ పిలుపునిచ్చారు.కోహిర్ పట్టణంలో వివిధ వార్డుల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ 99 రోజుల కార్యక్రమం జూన్ 12 వరకు కొనసాగుతుందని,కౌన్సిలర్లు అందరు స్థానికంగా అధికారులతో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పెండింగ్ ఫైల్స్ పరిష్కారం, పరిశుభ్రతపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మన పనితీరు ఉండాలని తెలిపారు. ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకుంటూ క్షేత్రస్థాయి సమస్యలు అధికారుల దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కరించుకోవాలని మున్సిపల్ చైర్మన్ సూచించారు. ప్రతి సమస్యపై ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. గత పాలకులు వైఫల్యం కారణంగా ప్రజలు మనకు అవకాశం ఇచ్చారని, రెండున్నర సంవత్సరాలలో రైతు రుణమాఫీ, రైతుభరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం సరఫరా వంటి అనేక కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసింది అన్నారు. మున్సిపాలిటీలకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ రంగానికి ప్రత్యేకంగా న్యాయం చేసేందుకు ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శశిధర్,కోహిర్ మున్సిపల్ వైస్,చైర్మన్ ఎండీ. హన్నాన్ జావీద్, కౌన్సిలర్లు సంపత్ కుమార్, శ్రీకాంత్,తో పాటు వివిధ వార్డుల కౌన్సిలర్లు,అధికారులు,పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో భువనగిరి పట్టణ అభివృద్ధికి కృషి....

**మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్**





**హైదరాబాద్ పల్స్ న్యూస్, జూన్ 06, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** భువనగిరి పట్టణంలోని వివిధ వార్డులైన 14, 15, 17, 18, 19, 21, 25, 28, 30, 32 వార్డుల్లో నిర్వహించబడుతున్న వార్డు సభలలో భాగంగా 15, 28, 30, 32 వార్డులలో శనివారం రోజున ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరైనారు. మున్సిపల్ కమిషనర్ కే.చంద్ర ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వార్డు సభ్యులు శ్రీమతి నాజియ రహమాన్ జహాంగీర్, శ్రీమతి సుదగాని సరిత రాజు, యం.డి. లయాఖ్ అహ్మద్, శ్రీమతి బర్రె సంఘవి కరుణాకర్ వీరి అధ్యక్షతన సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ తంగాళ్ళ పల్లి శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ.... రాష్ట్రంలో అనేక అభివృద్ధి పథకాలు చేపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో భువనగిరి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ ముగింపు సభల ద్వారా పట్టణ ప్రజలకు సాలిడ్ వేస్ట్ మేనేజిమెంట్ రూల్స్-2026, జల్ సంచయ్ - జల్ భగీరత పథకం క్రింద ఇంకుడు గుంతల నిర్మాణం, మురికి కాలువల శుభ్రం, పూడికతీత పనులు, వర్షాకాల సంసిద్ధత కార్యాచరణ ప్రణాళిక, మంచినీటి సరఫరా-నిర్వహణ, నీరు నిలిచే ప్రాంతాల నివారణ, పారిశుద్ధ్యం, రోడ్ల నిర్వహణ, వీధి దీపాలు, మొక్కలు-పర్యావరణ సంరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని, ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, వార్డు అధికారులు, స్థానిక నాయకులు నాయకులు మహిళా సంఘాల సభ్యులు, వార్డు ప్రజలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## షుగర్ వ్యాధి రావడానికి ముందే శరీరం

# ఈ సూచనలను తెలియజేస్తుంది.. అవేమిటంటే..

వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరిని వేధిస్తున్న అనారోగ్య సమస్యల్లో మధుమేహం కూడా ఒకటి. ఈ వ్యాధితో బాధపడే వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతుందని చెప్పవచ్చు. అయితే మధుమేహం ఒక్కసారిగా వచ్చే వ్యాధి కాదని, దానికి ముందే శరీరం చిన్న చిన్న సంకేతాల ద్వారా హెచ్చరిస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా ఒత్తిడి, హార్మోన్ల అసమతుల్యత, వయస్సు ప్రభావం లేదా ఆందోళనగా భావించే కొన్ని లక్షణాలు వాస్తవానికి ఇన్సులిన్ రెసిస్టెన్స్‌కు సంకేతాలు అవుతాయని తాజా వివరణలు చెబుతున్నాయి. చాలామంది ఈ సూచనలను సంవత్సరాల పాటు పట్టించుకోకపోవడం వల్ల తరువాత టైప్-2 డయాబెటిస్ బారిన పడుతున్నట్లు పేర్కొంటున్నారు. అలాగే టైప్ 2 డయాబెటిస్ ను సూచించే కొన్ని లక్షణాలను కూడా తెలియజేస్తున్నారు.

**హైపర్ ఇన్సులినీమియా సంకేతాలు..**


శరీరంలో ఇన్సులిన్ స్థాయిలు అధికంగా ఉన్నప్పుడు మెడ, చేతి కింద భాగాలు లేదా తొడల దగ్గర చిన్న చిన్న స్కిన్ ట్యాగ్స్ కనిపిస్తాయని నిపుణులు వివరిస్తున్నారు. ఇవి సాధారణ చర్మ సమస్యలుగా కనిపించినా, వాస్తవానికి శరీరంలో హైపర్ ఇన్సులినీమియా ఉన్నట్లు సూచించే సంకేతాలుగా చెబుతున్నారు. రక్తంలో ఇన్సులిన్ మోతాదు ఎక్కువగా ఉండడం వల్ల ఈ మార్పులు కనిపించే అవకాశం ఉంటుందని అంటున్నారు. అలాగే మెడ చుట్టూ నల్లగా, వెల్వెట్‌లా కనిపించే చర్మపు మచ్చలను అకాంథోసిస్ నైగ్రికాన్స్‌గా పిలుస్తారు. ఇది కూడా అధిక ఇన్సులిన్ ప్రభావంతో చర్మ కణాలు ఎక్కువగా స్పందించడం వల్ల ఏర్పడుతుంది. రక్త పరీక్షల్లో సమస్య బయటపడకముందే చర్మం ఈ మార్పుల ద్వారా హెచ్చరిక ఇస్తుంది. అదే విధంగా రాత్రి 3 నుంచి 4 గంటల మధ్య అకస్మాత్తుగా మేల్కొనడం, గుండె వేగంగా కొట్టుకోవడం, ఆందోళనగా అనిపించడం వంటి లక్షణాలు కూడా రక్తంలో చక్కెర స్థాయిల మార్పులతో సంబంధం ఉంటాయి. నిద్రలో బ్లడ్ షుగర్ ఒక్కసారిగా తగ్గిపోతే శరీరంలో కార్టిసోల్, అడ్రినలిన్ వంటి స్ట్రెస్ హార్మోన్లు విడుదలై ఈ లక్షణాలు కనిపించే అవకాశం ఉంటుంది. చాలామంది దీన్ని కేవలం ఆందోళన సమస్యగా భావిస్తారు. భోజనం చేసిన తర్వాత మధ్యాహ్న సమయంలో తీవ్రమైన అలసట రావడం కూడా రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరిగి మళ్లీ పడిపోవడం వల్ల అవుతుంది. దీనిని రియాక్టివ్ హైపోగ్లైసీమియాతో అనుసంధానిస్తారు. ముఖ్యంగా కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకున్న తర్వాత ఈ పరిస్థితి కనిపిస్తుంది.

**పొట్ట చుట్టూ కొవ్వు అధికంగా ఉంటే..**

ఎక్కువగా వ్యాయామం చేసినా, తక్కువగా తిన్నా పొట్ట చుట్టూ కొవ్వు తగ్గకపోవడం కూడా అధిక ఇన్సులిన్ ప్రభావమే అవుతుందని నిపుణులు వివరిస్తున్నారు. ఇన్సులిన్ అధికంగా ఉన్నప్పుడు శరీరంలో కొవ్వు కరిగే ప్రక్రియ నెమ్మదిస్తుంది. అందువల్ల బరువు తగ్గడం కష్టమవుతుంది. కేవలం కేలరీలు తగ్గించడం లేదా వ్యాయామం మాత్రమే చాలదు. హార్మోన్ల సమతుల్యత కూడా కీలకం. తీపి పదార్థాలపై అధిక కోరిక కూడా రక్తంలో చక్కెర మార్పులతో సంబంధం ఉంటుంది. చక్కెరను ఎక్కువగా తీసుకున్నప్పుడు మెదడులో డోపమైన్ పెరిగి తాత్కాలిక ఆనంద భావన కలుగుతుంది. తరువాత బ్లడ్ షుగర్ తగ్గిపోతే మళ్లీ తీపి పదార్థాల కోసం శరీరం కోరుకుంటుంది. ఇది వ్యక్తిగత బలహీనత కాదు, శరీరంలో జరిగే రసాయన మార్పుల ప్రభావం.

**జీవనశైలి మార్పులు..**

అలాగే భారతీయుల జీవనశైలిలో మార్పులు కూడా మధుమేహం పెరగడానికి ప్రధాన కారణమవుతున్నాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. టీతో పాటు బిస్కెట్లు తీసుకోవడం, కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే అల్పాహారం, తగినంత ప్రోటీన్ లేకుండా భోజనం చేయడం, నిద్రలేమి, ఒత్తిడి, కూర్చునే జీవనశైలి, అధిక చక్కెర వినియోగం వంటి అలవాట్లు ప్రమాదాన్ని పెంచుతున్నాయి. భోజనం చేసిన వెంటనే నిద్రగా అనిపించడం, ఎప్పుడూ ఆకలిగా ఉండటం, సాయంత్రం అలసట, పొట్ట చుట్టూ కొవ్వు తగ్గకపోవడం వంటి లక్షణాలను చాలామంది సాధారణ సమస్యలుగా తీసుకుంటారు. అయితే ఇవి భవిష్యత్తులో మధుమేహానికి సంకేతాలు అవుతాయి. శరీరం ముందుగానే ఇచ్చే ఈ చిన్న సంకేతాలను గుర్తిస్తే, జీవనశైలిలో మార్పులు చేసి మధుమేహాన్ని ముందుగానే నియంత్రించే అవకాశం ఉంటుంది.





# తాజాగా ఉండాలంటే..

ఈ ఎండలకు తాజా కూరగాయలు కూడా వడలిపోతున్నాయి. వాటిని తెచ్చుకొని నాలుగు రోజులు ఇంట్లో ఉంచుకుంటే మరింత పాడైతున్నాయి. ఫ్రిజ్‌లో నిల్వ చేసినా తాజాగా ఉండటం లేదు. ఈ పరిస్థితుల్లో కూరగాయల తాజాగా ఉంచుకోవడం ఎట్లా? అనే సందేహం ప్రతి ఇల్లాలికీ ఉన్నదే. ఈ సందేహం ఉన్న వారికోసం ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ ఆథారిటీ ఆఫ్ ఇండియా కూరగాయల తాజాదనం కాపాడుకునేందుకు కొన్ని సూచనలు చేసింది. అవేమింటే.. కూరగాయలు, ఆకుకూరలు ఇంటికి తీసుకురాగానే.. ఆలస్యం చేయకుండా శుభ్రంగా కడగాలి.కడిగిన కూరగాయలు, ఆకుకూరలను వెంటనే ఫ్రిజ్‌లో పెట్టకూడదు. వాటిని ఉతికిన వస్త్రం, లేదా శుభ్రమైన పేపర్(న్యూస్ పేపర్ వాడకూడదు)తో తుడవాలి.ఆకుకూరల్లో నీరు ఎక్కువగా ఉంటుంది. కడినప్పుడు మిగిలి ఉండే నీటి వల్ల అవి పాడైపోతాయి. కాబట్టే ఆరేంత వరకు వాటిని బయటి వాతావరణంలోనే ఉంచాలి. నెట్ (వల)లాగా ఉండే సంచులు లేదా గాలి ప్రసరించే బ్యాగుల్లో పెట్టి ఫ్రిజ్‌లో పెట్టుకోవాలి.కూరగాయలను ప్లాస్టిక్ బ్యాగుల్లో, కంటెయినర్లలో పెట్టి ఫ్రిజ్‌లో ఉంచకూడదు. అధిక తేమ ప్రభావం వాటిపైనా పడితే పాడైపోతాయి. ట్రేలు, కంటెయినర్లపై మూతలు లేకుండా జాగ్రత్తపడాలి.వారానికి సరిపోయే కూరగాయలు తెచ్చి ఫ్రిజ్‌లోని అరలు నింపుతారు. ఇలా నింపడం వల్ల కూడా కూరగాయలు పాడైపోయే ప్రమాదముంది. గాలి సరిగా ప్రసరించకపోతే అడుగున ఉండిపోయిన కూరగాయలు పాడవుతాయి. వాటిలో పెరిగిన బ్యాక్టీరియా పై కూరగాయలకూ విస్తరిస్తుంది. కూరలు, పొడులు, వంటకాలనూ పాడుచేస్తుంది. అందుకే, వారానికి కాకుండా.. మూడు రోజులకు సరిపడా కాయగూరలు తెచ్చి, శుభ్రంగా కడిగి వాడుకోడం మేలు.



## కాలి మడమ నొప్పినిల

# తగ్గించే సింపుల్ చిట్కాలు..

చాలా మంది ఉదయం నిద్రలేవగానే మడమ నొప్పి అధికంగా ఉంటుంది. దీనికి ప్రధాన కారణం ఎక్కువ సేపు నిలబడటం. సరైన పాదరక్షలు ధరించకపోవడంతోపాటు అధిక బరువు ఉండటం మరో కారణం. రోజంతా మన శరీర బరువు మొత్తం మన పాదాలపై పడుతుంది. అందుకే మడమ నొప్పి కారణంగా చాలా మంది ఉదయాన్నే లేవడానికి ఇబ్బంది పడతారు. మరి ముఖ్యంగా ఉదయం వేళ.. మనం పాదం నేలపై ఆనించిన వెంటనే మడమలో తీవ్రంగా గుచ్చుతున్నట్లుగా నొప్పి ఉంటుంది. వైద్య పరిభాషలో దీనిని ప్లాంటార్ ఫాసైటిస్ అని అంటారు.

**ఇది ఎందుకు వస్తుందంటే..?**

ప్లాంటార్ ఫాసియా అనేది మన మడమ నుంచి కాలివేళ్ళ వరకు విస్తరించి ఉండే ఒక మందపాటి కండర కణజాలం. మనం నడిచేటప్పుడు లేదా పరిగెత్తేటప్పుడు మన పాదాలపై పడే ఒత్తిడిని గ్రహించడానికి అది ఒక షాక్ అబ్జార్బర్‌లా పని చేస్తుంది. ఈ కణజాలంపై అధిక ఒత్తిడి పడటం వల్ల స్వల్ప వాపు రావచ్చు. దీనినే ప్లాంటార్ ఫాసైటిస్ అని అంటారు.

**ఈ సమస్యకు ప్రధాన కారణాలు..**

అధిక సమయం నిలబడి ఉండటం. ఉదాహరణకు ఉపాధ్యాయులు, కూరగాయలు లేదా ఇతర వ్యాపారులు, వంట పని చేసేవారు గంటల తరబడి నిలబడి పని చేసే మహిళలకు ఈ నొప్పి వచ్చే అవకాశం ఉంటుంది.ఫ్లాట్ చెప్పులు లేదా హీల్స్ అతిగా వాడటం వల్ల పాదంలో అసమతుల్యత ఏర్పడి.. మడమపై ఒత్తిడి పెరుగుతుంది.శరీర బరువు అధికంగా ఉన్నప్పుడు, నడిచేటప్పుడు మొత్తం బరువు మడమపై పడుతుంది. దీనివల్ల ప్రధానంగా మడమ నొప్పి వస్తుంది.

**మడమ నొప్పిని తగ్గించడానికి ఉన్న సింపుల్ చిట్కాలు..**

**ఐస్ థెరపీ (ఐస్ మసాజ్):** ఒక ప్లాస్టిక్ వాటర్ బాటిల్‌లో నీళ్లు నింపి డీప్ ఫ్రిజ్‌లో పెట్టాలి. అందులో నీరు గడ్డ కడుతుంది. తర్వాత ఆ బాటిల్‌ను నేలపై ఉంచి.. మీ పాదాలను ముఖ్యంగా మడమలను.. దానిపై ముందుకు వెనుకకు రుద్దాలి. రోజుకు 10 నుంచి 15 నిమిషాల పాటు ఇలా చేయడం వల్ల వాపు తగ్గి, నొప్పి నుంచి తక్షణ ఉపశమనం లభిస్తుంది.గోరువెచ్చని నీరు.. రాతి ఉప్పు: ఒక తొట్టిలో గోరువెచ్చని నీటిని తీసుకుని.. అందులో రెండు టేబుల్ స్పూన్ల రాతి ఉప్పు లేదా ఎప్సమ్ సాల్ట్ కలపాలి. ఆ నీటిలో మీ పాదాలను 15 నిమిషాల పాటు నానబెట్టాలి. ఉప్పునీటిలోని మెగ్నీషియం.. కండరాల నొప్పిని అలసటను త్వరగా తగ్గిస్తుంది.

**వ్యాయామం..**

ఉదయం నిద్రలేచే ముందు.. మీ పాదాలు, కాలివేళ్ళను పైకి కిందకి సాగదీయండి. అలాగే నేలపై ఒక చిన్న టవల్ పరిచి.. ఆ టవల్‌ను మీ కాలివేళ్ళకు దగ్గరగా లాగడానికి ప్రయత్నించండి. ఇది ప్లాంటార్ పాసియా కండరాలను బలపరుస్తుంది.సరిపోయే బూట్లు వాడాలి.. లోపల లేదా బయట.. మడమ భాగంలో మృదువైన కుషన్లు ఉన్న బూట్లను మాత్రమే వాడాలి. కాళ్లకు ఏమీ లేకుంటా నేలపై ఎప్పుడూ నడవవద్దు.ఈ జాగ్రత్తలతో పాటు సూచించిన చిట్కాలను క్రమం తప్పకుండా పాటిస్తే.. మీకు కొన్ని రోజుల్లో మడమ నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.